జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | శనివారం 26 సెప్టెంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :253 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967


## ఉత్తరాంధ్రలో
# వరద నష్టం


- వందల ఎకరాల్లో నీటమునిగిన పంటలు
- నిండుకుండలా జలాశయాలు
- తీవ్ర వాయుగుండం ప్రభావంతో 3-4 రోజులపాటు కురిసిన వర్షాలు
- ఉత్తరాంధ్ర కరవు తీర్చినా తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి
- ప్రధానంగా చాలా చోట్ల రోడ్లు, వంతెనలు, కల్వర్టులు కొట్టుకుపోయాయి.



**అమరావతి**

తీవ్ర వాయుగుండం ప్రభావంతో 3-4 రోజులపాటు కురిసిన వర్షాలు ఉత్తరాంధ్ర కరవు తీర్చినా తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. ప్రధానంగా చాలా చోట్ల రోడ్లు, వంతెనలు, కల్వర్టులు కొట్టుకుపోయాయి. గాలివానలు వందల ఎకరాల్లో పంటలను దెబ్బతీశాయి. ఏజెన్సీల్లో జలాశయాలు నిండుకుండల్లా మారగా గెడ్డలు ఇంకా పొంగిపొర్లుతూనే ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో కురిసిన వర్షాలకు చాలా చోట్ల వంతెనలు, కల్వర్టులు కొట్టుకుపోయాయి. పాడేరు నుంచి జి.మాడుగుల మీదుగా చింతపల్లి వెళ్లే మార్గం కుంగి రాకపోకలు నిలిచాయి. వాగుల ఉద్ధృతికి జీ.కే వీధి, పాడేరు, ముంచంగిపుట్టు జి.మాడుగుల, పెదబయలు మండలాల్లో కొన్ని గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. - మిగతా3లో

## ఓటు బ్యాంక్ రాజకీయాలపై కాదు
## సామాజిక సంస్కరణలపై దృష్టి పెట్టండి



- కార్యకర్తలకు మోదీ పిలుపు
- 12 ఏళ్లలో దేశంలోని నగరాలు, గ్రామాల మధ్య అంతరం గణనీయంగా తగ్గిందన్న ప్రధాని
- గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఎంతో మెరుగుపడ్డాయని చెప్పిన నరేంద్ర మోదీ
- దేశంలో మహిళల్లో స్వయం సమృద్ధి కూడా పెరిగింది



## ఐరాస పట్ల వారికి
## నిజమైన శ్రద్ధలేదు


- కేవలం దానిని వాడుకుంటున్నారు
- ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు వ్యతిరేకించే వారికి దాని పట్ల నిజమైన శ్రద్ధలేదు
- కేవలం వారు దానిని వాడుకుంటున్నారు
- భారత విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు

## నవంబర్ 1 నుంచి
# ఖరీఫ్ ధాన్యం సేకరణ



- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- రాష్ట్రవ్యాప్తంగా 2,619 కొనుగోలు కేంద్రాలు
- వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఈ ఖరీఫ్‌లో దాదాపు 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని ప్రభుత్వం లక్ష్యం
- ఎల్‌నినో ప్రభావంతో ధాన్యం సేకరణ అంచనా తగ్గింది
- కల్లాల నుంచి మిల్లులకు ధాన్యం రవాణాకు 31 వేల వాహనాలు అందుబాటులో ఉంచుతాం.

## విఘ్నేశ్వరా
# వెళ్లి రావయ్యా



- గంగమ్మ ఒడికి చేరిన ఖైరతాబాద్ గణనాథుడు
- 11 రోజుల పాటు భక్తులతో విశేష పూజలందుకున్న ఖైరతాబాద్ గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. వినాయక నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది
- ఈ మహాగణపతిని కడసారి దర్శించుకునేందుకు భక్తులు అశేషంగా తరలివచ్చారు.

## పాకిస్థాన్‌కు నిద్ర పట్టనివ్వడం లేదు



- అంతర్జాతీయ ట్రేడ్ షో నాల్గో ఎడిషన్ కార్యక్రమంలో ప్రసంగించిన అమిత్ షా
- బీజేపీ ప్రభుత్వ హయాంలో యూపీలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని వ్యాఖ్య
- బ్రహ్మోస్ క్షిపణుల ధాటికి పాకిస్థాన్ మోకరిల్లాల్సి వచ్చిందన్న షా





## బీజేపీ సాకులు
## చెప్పడం ఆపేయాలి

- 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారు
- ఎస్ఐఆర్ వివాదంపై బీజేపీ సాకులు చెప్పడం ఆపేయాలి
- ఈ సమస్యను కేవలం ఒక రాజకీయ ఆరోపణగా కొట్టిపారేయలేం

## అహ్మదాబాద్‌లో మంత్రి లోకేశ్
# పెట్టుబడుల వేట



- వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు
- గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మంత్రి లోకేశ్ పెట్టుబడుల వేట కొనసాగిస్తున్నారు
- పెట్టుబడుల అవకాశాలపై ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఆయా సంస్థల ప్రతినిధులు హామీ
- అహ్మదాబాద్ వేదికగా పారిశ్రామిక భాగస్వామ్యాలకు కొత్త బాట పడిం.
- కాకినాడలో బహుముఖ పారిశ్రామిక పార్కు

**అమరావతి**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మంత్రి లోకేశ్ పెట్టుబడుల వేట కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. క్లీన్ ఎనర్జీ నుంచి ఫార్మా ఇండస్ట్రియల్ పార్కులు, ఎడిబుల్ ఆయిల్స్, టైర్ల తయారీ వరకు ఏపీని కొత్త పెట్టుబడుల హబ్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మంత్రి లోకేశ్ ప్రతిపాదించారు. టోరెంట్, వెల్‌స్పన్, గోకుల్ ఆగ్రోస్, చిరిపాల్ గ్రూపులతో జరిగిన వరుస భేటీల్లో భారీ విస్తరణలకు రాష్ట్రాన్ని ఎంచుకోవాలని ఆహ్వానించారు. పెట్టుబడుల అవకాశాలపై ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఆయా సంస్థల ప్రతినిధులు హామీ ఇవ్వడంతో - మిగతా3లో

## సహాయకచర్యలు
# వేగవంతం చేయాలి

- వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటన
- భారీ వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో సహాయక, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయాలి
- ఉన్నతాధికారులు, పార్వతీపురం మన్యం, కోనసీమ, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్
- పొలాల్లో నిలిచిన వర్షపు నీటిని వెంటనే తొలగించేందుకు చర్యలు చేపట్టాలి.



# ఓటుహక్కు పరిరక్షణకు రాష్ట్రవ్యాప్త ఉద్యమం

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య**
**నిలిపివేసి అర్హులైన ప్రతి ఓటరు హక్కును కాపాడాలి**
**సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ కార్యక్రమాలు**

కడప, సెప్టెంబర్ 25: ఓటుహక్కు పరిరక్షణ, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య తెలిపారు. ప్రక్రియను నిలిపివేయాలని, ఈ ప్రక్రియలో తప్పుగా తొలగించిన అర్హులైన ఓటర్లందరి ఓటుహక్కును పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక్క అర్హుడి పేరు కూడా ఓటర్ల జాబితా నుంచి అన్యాయంగా తొలగించకూడదని, ప్రతి అర్హుడి ఓటుహక్కును నిర్ధారించాలని అన్నారు.ఎన్నికల సంఘం పనితీరుపై వెలుగులోకి వచ్చిన అంశాలపై సమగ్ర వివరణ ఇవ్వాలని ఈశ్వరయ్య కోరారు. ఓటర్ల జాబితాల నిర్వహణలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని, ఓటర్ల డేటాబేస్ కేంద్రీకరణపై వచ్చిన అభ్యంతరాలపై ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలని అన్నారు. ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడుతూ ఓటర్ల జాబితాల్లో పారదర్శకతను నిర్ధారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పేరుతో అర్హులైన ఓటర్లు తమ ఓటుహక్కును కోల్పోయే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 28 భగత్‌సింగ్ జయంతి నుంచి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వామపక్ష పార్టీలు, పౌరసంఘాలు, ప్రజాస్వామ్య వేదికలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణ, ఓటుహక్కు రక్షణ కోసం అన్ని ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా కదలాలని, ఈ ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు



విస్తరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య కోరారు.

# ప్రజా సమస్యపై మంత్రి ఎన్.ఎండి. ఫరూక్ తక్షణ స్పందన

**13వ వార్డులో రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం**

**నంద్యాల సెప్టెంబర్ =25: ప్రజాజ్యోతి** నంద్యాల పట్టణ పరిధిలోని 13వ వార్డు, భీమాస్ హోటల్ సమీపంలో ఉన్న నేషనల్ జూనియర్ కాలేజ్ రోడ్డు సమస్యపై రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టారు. సదరు రోడ్డు పూర్తిగా పాడైపోవడంతో పాటు, వర్షం పడిన ప్రతిసారీ రోడ్డుపై భారీగా నీరు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానిక ప్రజలు మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకువెళ్లారు. కాలేజీ విద్యార్థులు, స్థానికులు రాకపోకలకు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకున్న మంత్రి ఫరూక్ , సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి ఫరూక్ ఆదేశాలతో సంబంధిత అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. 13వ వార్డు భీమాస్ హోటల్ ఎదురుగా ఉన్న రోడ్డుపై వర్షపు నీరు నిలవకుండా, గుంతలను పూడ్చేందుకు అవసరమైన 'వెట్‌మిక్స్' మెటీరియల్‌తో ప్యాచ్ వర్క్ (రోడ్డు మరమ్మతు) పనులను వేగవంతంగా చేపట్టారు. సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి రోడ్డు పనులు ప్రారంభించినందుకు గాను 13వ వార్డు ప్రజలు, విద్యార్థులు మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి




కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు .

# కుందూ నది వంతెనను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**వైఎస్సార్ నగర్, నందమూరి నగర్ ప్రజల రాకపోకల సమస్యపై ప్రత్యేక దృష్టి**
**అధికారులతో కలిసి బ్రిడ్జి పరిస్థితిపై సమీక్ష ;**
**శాశ్వత పరిష్కారానికి ఆదేశాలు**

**నంద్యాల సెప్టెంబర్ =25:ప్రజాజ్యోతి** నంద్యాల పట్టణ పరిధిలోని వైఎస్సార్ నగర్, నందమూరి నగర్‌లకు రాకపోకలు సాగించే నూతన కుందూ నది బ్రిడ్జిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ ప్రాంత కాలనీల ప్రజలు ప్రతిరోజూ పట్టణంలోకి వచ్చేందుకు ఈ వంతెనే ప్రధాన ఆధారంగా అవుతుందన్నారు . వర్షాకాలంలో కుందూ నది ప్రవాహం పెరిగినప్పుడు, బ్రిడ్జిపై రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులను, వంతెన ప్రస్తుత స్థితిగతులను మంత్రి ఫరూక్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ వైఎస్సార్ నగర్, నందమూరి నగర్ ప్రజలకు నిరంతరాయంగా, సురక్షితంగా రవాణా సౌకర్యం కల్పిం చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు . బ్రిడ్జి పనులు , పటిష్టత పనులకు సంబం ధించి తక్షణమే నివేదిక రూ పొందించాలని, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిం చకుండా పనులను వేగవంతం చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ శేషన్న , నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగల విశ్వనాథరెడ్డి , తాటికొండ బుగ్గ రాముడు ,



చంద్రారెడ్డి , మహేష్ మరియు అధికారులు, సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికా రులు, స్థానిక ప్రజాప్రతి నిధులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ ఛాంపియన్లకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఘన సన్మానంలి

**సీనియర్ మెన్స్ విభాగంలో స్వర్ణ పతకం సాధించిన నంద్యాల జిల్లా జట్టులి**
**క్రీడల్లో రాణించి జిల్లాకు మరింత గుర్తింపు తేవాలని మంత్రి ఫరూక్ ఆకాంక్షలి**

**నంద్యాల= సెప్టెంబర్ =25:ప్రజాజ్యోతి** రాష్ట్ర స్థాయి సీనియర్ బేస్‌బాల్ (పురుషుల) పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని, బంగారు పతకాన్ని సాధించిన నంద్యాల జిల్లా జట్టు సభ్యులను నంద్యాల మంత్రి క్యాంప్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా విజేతలైన క్రీడాకారులను మంత్రి ఫరూక్ శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ




నంద్యాల యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం జిల్లాకే గర్వకారణమని అన్నారు. క్రీడాకారులు నిరంతర సాధనతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ వారికి తన ఆశీస్సులు అందజేశారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన




పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ఏపీఈ అధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్, జిల్లా బేస్‌బాల్ గౌరవ సలహాదారు చలం బాబు , జిల్లాల బేస్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శులు సుబ్బయ్య, రమణయ్య, నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ నరేష్ నాయుడు, మాజీ కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్ తో పాటు ఇతర నాయకులు, క్రీడా ప్రముఖులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్..

**విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ**

**హొళగుంద, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి న్యూస్ –** విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా హొళగుందలోని మదర్ థెరిసా పాఠశాలలో డీవార్మింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కడుపులో నులిపురుగుల నివారణ కోసం విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది సూచనల మేరకు ఆల్బెండజోల్ మాత్రలను అందించారు. పాఠశాల కరస్పాండెంట్ కె. వీరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్‌మెంట్ నుంచి మౌనిక, ఆశా వర్కర్లు మహాలక్ష్మి, బసమ్మతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల వయస్సుకు అనుగుణంగా ఆల్బెండజోల్ మాత్రలను ఆరోగ్య సిబ్బంది సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతూ.. పిల్లల్లో నులిపురుగుల సమస్య కారణంగా ఆకలి తగ్గడం, కడుపునొప్పి, పోషకాలు సక్రమంగా శరీరానికి అందకపోవడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం



ఉందన్నారు. నులిపురుగుల నివారణకు ప్రభుత్వం నిర్వహిస్తున్న డీవార్మింగ్ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు భోజనం చేసే ముందు, మరుగుదొడ్డిని ఉపయోగించిన తర్వాత సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవడం, గోళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవడం, శుభ్రమైన నీటిని తాగడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. పాఠశాల, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు శారీరక అభివృద్ధికి ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని కరస్పాండెంట్ కె. వీరేష్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## తమ న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వీఆర్ఏలు వినతిపత్రం అందజేత.

**ఆలమూరు సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):** మండల కేంద్రమైన ఆలమూరు తాసిల్దార్ కార్యా లయం ఎదుట గల ధర్నా చౌక్ లో గ్రామ రెవెన్యూ సహాయకులు(వీఆర్ఏలు) చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 10వ రోజుకు చేరింది. మండల వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో ఆలమూరు మా ర్కెట్ వద్ద గల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్ర హానికి వినతి పత్రం ఇవ్వడమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పే స్కేల్ ఇవ్వాలని, అర్హులైన వారికి పదోన్నతి కల్పించాలని, మరణించిన వీఆర్ఏ కుటుంబాల్లో ఒకరికి కారుణ్య నియామకం కల్పించాలని వారు డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇషాక్, సెక్రటరీ కంతేటి శివరామారావు, ఉపాధ్యక్షుడు భువనగిరి ఏసు, సలహాదారుడు జి నాగేశ్వ రరావు, మండల వీఆర్ఏలు దీక్షలో పాల్గొని నినాదాలు చేశారు.



## చీకటి గోపి మరణానికి కారణమైన పోలీసులపై కటిన చర్యలు తీసుకోవాలి

**నంద్యాల శిరివెళ్ల సెప్టెంబర్ 25ప్రజాజ్యోతి** పోలీసు వేధింపు వల్ల తాడికొండ నియోజక వర్గంలో చనిపోయిన చీకటి గోపి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి కోరారు శుక్రవారం నాడు సిరివెళ్ల పట్టణంలో స్థానిక విలేక రులతో మాట్లాడుతూ చీకటి గోపి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రభుత్వ ఉద్యోగము 30 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేశా చెల్లించాలని కోరారు ఈ సందర్భంగామాలల రాష్టా కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు హత్యాకాండలు అధికమయ్యాయి అని ఆరోపించారు రాష్ట్రంలో దళిత హోంమంత్రి ఉండి కూడా దళితులకు న్యాయం జరగలేదని వాపోయారు తాడికొండ నియోజకవర్గం లో ఒక దళితుడు చనిపోతే కనీసం ఒక్క శాసనసభ్యుడు కూడ కుటుంబాన్ని పరామర్శిం చకపోవడం దారుణమని ఖండించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వైసిపి పుల్లయ్య మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు భీమద్దిలేటి మాల మహానాడు నందాల మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఆలమూరు మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా లక్ష్మీ ప్రత్యూష.

**ఆలమూరు సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):మండల** పరిషత్ పాలక వర్గాల గడువు ముగియ డంతో గురువారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వచ్చింది.ఏడి హోదా ఉన్న అధికారులనే మండలాల ప్రత్యేక అధికా రులుగా నియమించారు. ఆలమూరు మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన గ్రౌండ్ వాటర్ అసిస్టెంట్ డైరెక్టర్ పి లక్ష్మీ ప్రత్యూష.ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు వీరె కొనసాగనున్నారు.



## అంగన్ వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్‌లి

**గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలిలి**
**చిన్నారులకు నాణ్యమైన విద్య, వికాసానికి కృషి చేయాలిలి**
**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు : మంత్రి ఎన్ఎండి ఫరూక్ హెచ్చరికలి**



**నంద్యాల సెప్టెంబర్ =25 ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ నంద్యాల అర్బన్ పరిధిలోని పాన్ పట్టి ఏరియాలో ఉన్న 20 వ నెంబర్ అంగన్ వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అంగన్ వాడీ కేంద్రంలోని రిజిస్టర్లను, హాజరు పట్టికను స్వయంగా పరిశీలించారు. కేంద్రంలో చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం నాణ్యత, పంపిణీ వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతీ ఒక్కరికీ పౌష్టికాహారం సక్రమంగా అందాలని, కేంద్రాల నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చట్టపరమైన, శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్ , ఎన్టీఆర్ షాది ఖానా చైర్మన్ అక్బర్ , రాజేష్ (బుజ్జి) , ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు

## ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర పీఏసీ మెంబర్ శ్రీ. వై. విశ్వేశ్వర్ రెడ్డి

## అన్న గారు విద్యార్థి విభాగం రాష్ట్ర

1.పార్టీ ఐడెంటి కార్డ్స్ పంపిణీ

2. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావడం





సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జీ శ్రీనివాస్ నాయుడు :-వజ్రకరూర్ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు అలాగేలిమండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు సీనియర్ లీడర్ల పాల్గోనడం జరీగింది.మండలంలోని అన్ని గ్రామాలకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐడెంటి కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది. అలాగే స్థానిక సంస్థలకు గ్రామస్థాయి నుంచి మండల స్థాయి నియోజకవర్గ స్థాయి వరకు ఎంపీటీసీ సర్పంచ్ ఎంపీపీ జడ్పిటిసి ఎన్నికలకు అందరూ ఐక్యత గా పనిచేయాలని పార్టీ అభ్యర్థి వీజయానీకీ కృషి చేయాలని మాట్లాడడం జరిగింది స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని ప్రతి గ్రామంలో కార్యకర్తలు నాయకులు మధ్య సమన్మయం ఉండాలి ప్రజల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలు వినాలి కూటమీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చలేకపోవడం నిరుద్యోగ భృతి 50 సంవత్సరముల కే పెన్షన్ ఆడబిడ్డ నిధి నెలకు 1500 ఈ సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చు కోకుండా రాష్ట్రం లోని రైతులను యువతను నిరుద్యోగులను ఉద్యోగులను మహిళలను అన్ని వర్గాల వారిని ఈ ప్రభుత్వం మోసం చేస్తూనే ఉందీలిముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేయండి ఈ స్థానిక సంస్థల ఎన్నికలను 2029 ఎలక్షన్ల కి రిఫ్రెండంగా తీసుకుని మన పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని తెలియజేయడమైనది 2029 ఎలక్షన్లలో ఉరవకొండలో మన ప్రియతమ నాయకులు శ్రీ.వై. విశ్వేశ్వర్ రెడ్డి అన్న గారిని ఎమ్మెల్యేగా గెలిపించు కుంటూ రాష్ట్రంలో మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజే యడమైనది కాబట్టి మనమందరం ఐక్యతతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాని ఎగురవేయాలని తెలియజే యడమైనది.ఈ సమావేశం వజ్రకరూరు మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు డిస్ సురేష్ మండల ఉపాధ్యక్షుడు ఉస్మాన్ జిల్లా సెక్రెటరీ మల్లెల జగదీష్ మాజీ మార్కెట్ చైర్మన్ బోయ సుశీలమ్మ వజ్రకరూరు గ్రామ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి మాజీ సర్పంచ్ మోనాలిసా సీనియర్ నాయకులు కమలపాడు నారాయణరెడ్డి రైతు సంఘం కార్యదర్శి నాయుడు కొనకొండ్ల గోవిందు రాకెట్ల బాబు నెట్టికల్లు విజయ్ మాజీ సర్పంచ్ భూమా కమలమ్మ భరత్ రెడ్డి హోతురు విజయ్ అమర్ సాయపురం రమేష్ నరసింహులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కృష్ణ సీనియర్ నాయకులు బీమా రఘుపతి ఆది ఎద్దాటి రమేష్ యోగానంద చంద్ర పరమేష్ రామచంద్ర జగన్ రెడ్డి వెంకటేష్ నాయక్ తిరుమలేష్ నాయక్ రాజశేఖర్ రామాంజినమ్మ కొనకొండ్ల లింగరాజు సంజప్ప కడమలకుంట వెంకటేష్ కె. సుంకన్న అనంత కుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 25.** అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న పలు సేవలను అర్హులైనవారందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గన్నా బత్తుల సత్యవతి అన్నారు. అంగన్వాడి ఉత్సవ కార్యక్రమం లో భాగంగా పోడూరు వాటర్ ట్యాంక్ రోడ్డు నందు అంగన్వాడీ మెయిన్ సెంటర్ వద్ద జరిగిన అంగన్వాడి ఉత్సవ కార్యక్రమం పండగలా జరిగింది. ప్రధానమంత్రి సర్ నరేంద్ర మోడీ గారి 25 సంవత్సరాల ప్రజా సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా సిడిపిఓ ఇందిర ఆదేశాల మేరకు ఈరోజు పోడూరు మండలం కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని బిజెపి అధ్యక్షుడు చింతపల్లి రమేష్.తెలిపారు. అంగన్వాడి సెంటర్లో గర్భిణీ బాలింతలకు ఇచ్చే సరుకుల నాణ్యత గురించి, వాళ్ళు తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి, ప్రీస్కూల్ పిల్లలకి నేర్పే ఆటపాటల గురించి, సూపర్వైజర్ హసీనా వివరించారు. పోడూరు మండల టిడిపి అధ్యక్షులు రుద్ద రాజు రమేష్ రాజు మాటా ్లడుతూ అంగన్వాడి సేవలు, అంగన్వాడీ కేంద్రం నుండి అమలు జరిగే పథకాలు లబ్ది దారులు తెలుసుకోవా లన్నారు. మాజీ సర్పంచ్ రుద్ర రాజు సుజాత మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొక్క గణపతి పోడూరు సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి పురుషోత్తం రుద్దరాజు రవిరాజు గెద్దాడ అంజి గుత్తుల వెంకటేశ్వర్లు రుద్రరాజు సురేష్ రాజు బిజెపి పోడూరు మండల మహిళా అధ్యక్షురాలు సిహెచ్ జ్యోతి భవాని బండి కాంద్రేకుల సత్యనారాయణ షేక్ బావాజీ కే దివ్యవాణి ఏసి డిపిఓ పి నాగరత్నం గ అంగన్వాడి కార్యకర్త పిల్లి లక్ష్మి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వరద ముప్పుపై అప్రమత్తమైన అధికారులు..





-భాస్కర్ కాలనీ వాసులకు ముందస్తు పునరావాస ఏర్పాట్లు

-ఎంపిడిఓ ఆశీర్వాదం

**కూనవరం,,సెప్టెంబర్ 25. ప్రజా జ్యోతి ఎగువ** ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు గోదావరి,శబరి నదులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మండల యంత్రాంగం అప్రమత్త మైంది.లోతట్టు ప్రాంతమైన భాస్కర్ కాలనీలో నివసించే ప్రజలకు ఎలాం టి ఇబ్బంది కలగకుండా ముందస్తు గా పునరావాస కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు.ఎంపిడీవో కార్యాల యం వద్ద ఉన్న ప్రభుత్వ కార్యాల యాలను శుభ్రం చేయడంతో పాటు కరెంటు,ఫ్యాన్ల ఏర్పాట్లను ఎంపీడీ వో ఆశీర్వాదం,డిప్యూటీ ఎంపీడీవో జగన్నాథం స్వయంగా పర్యవేక్షిస్తు న్నారు.గాలి,వర్షం కారణంగా చెట్టు కొమ్మలు విద్యుత్ లైన్లకు తగలడం తో,ఎన్డీఆర్ఎఫ్ బృందం సహాయం తో ఎంపీడీవో ఆశీర్వాదం వాటిని తొలగించి ప్రమాదాన్ని నివారించా రు.వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజల భద్రతకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వీఆర్వో రాజారావు ఉన్నారు.

# తుఫాన్ కారణంగా నష్టపోయే ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

## మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

## సీపీఎం జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు డిమాండ్

**కూనవరం సెప్టెంబర్ 25. ప్రజా జ్యోతి**కూనవరం సిపిఎం పార్టీ మార్త శ్రీరామ్మూర్తి భవనములో సమావేశం బాబు బొరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మేకలు నాగేశ్వరావు మాట్లాడుతూ ఇటీవల తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, అకాల వరదల కారణంగా మండలంలోని రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయ పనులు లేక రైతులు, వ్యవసాయ కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మండలంలోని పలు ప్రాంతాల్లో వరి, మిర్చి, మినుము, పెసర తదితర పంటలు సాగులో ఉన్నాయని, తుఫాన్ కారణంగా వచ్చిన అకాల వరదలతో పంటలు దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే నష్టపోయిన పంటలను అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి, బాధిత రైతులకు తక్షణమే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గతంలో చిన్న, సన్నకారు, మధ్యతరగతి రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై మినుములు, కందులు తదితర విత్తనాలను అందించేదని, వ్యవసాయ పరికరాలను కూడా సబ్సిడీపై అందించేవారని గుర్తుచేశారు. అయితే ఈ ఏడాది సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ పరికరాలు రైతులకు ఎందుకు అందించలేదో పాలక ప్రభుత్వాలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. తుఫాన్, వర్షాలు, పంట నష్టాలతో రైతులు ఆర్థికంగా మరింత ఇబ్బందుల్లోకి వెళ్లకుండా కూనవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వ్యవసాయ పనులు లేని కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 రోజుల పని కల్పించి, రోజుకు కనీసం రూ.600 వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న మండల కమిటీ సభ్యులు నాగమణి, పాయం సత్యనారాయణ, తాలూరి శ్రీనివాస్, తెల్లం తమ్మయ్య, వుయిక కన్నయ్య మాజీ ఎంపిటిసి దర్మల అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.




## వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్ ) గా గుంటూరి పెద్దిరాజు.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.** సెప్టెంబర్ 25.పాలకొల్లు, ఆచంట నియోజకవర్గాల వైస్సార్సీపీ సీనియర్ నాయకులు పోడూరు మండలం మాజీ జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్)గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పిఎసి సభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు ఆశీస్సులతో నియమితులయ్యారు. తనను వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంటు) గా నియమించడం పట్ల వైస్సార్సీపీ అధినేత వై యస్ జగన్మోహనరెడ్డి, మాజీ మంత్రి చెరుకువాడ రంఘానాధరాజుకు తనను ఎప్పుడూ వెన్నంటి ఉంటున్న పాలకొల్లు, ఆచంట మండలాల వైసీపీ నాయకులకు గుంటూరి పెద్దిరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరి పెద్దిరాజును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు కలిసి అభినందనలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రజలు బాధ్యతగా ముందుకు రావాలి.



బెస్ట్ హ్యూమన్ బీయింగ్ అవార్డు గ్రహీత యామిని దేవి శ్రీ.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 25.** పర్యావరణ పరిరక్షణకు ప్రజలు తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని సమాజ సేవకు రాలు,బెస్ట్ హ్యూమన్ బీయింగ్ అవార్డు గ్రహీత కె యామిని దేవి శ్రీ. పిలుపునిచ్చారు. పాలకొల్లు రెల్లిపేటలో 62 అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడుతూ వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్న రెల్లి కులస్తుల సంఘం సభ్యులను వినాయక ఉత్సవ మండపంను సందర్శించిన యామిని దేవిశ్రీ అభినందించారు.మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే సందేశంతో ఎంతో శ్రమపడి 62 అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి పాలకొల్లు పరిసర గ్రామాల భక్తుల ప్రశంసలు అందుకోవటం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్న రెల్లి కులస్తుల సంఘం కమిటీ సభ్యులకు యామిని దేవిశ్రీ చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాహుల్ సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు, సభ్యులు వీరా మల్లికార్జునుడు పాల్గొనగా రెల్లి కులస్తుల సంఘం కమిటీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## రామిశెట్టి కార్తీక్ మాతృమూర్తి ఆదిలక్ష్మి మృతి పట్ల వైఎస్సార్సీపీ నాయకుల సంతాపం



**ఎటపాక, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** భద్రాచలం సిటీ కేబుల్, జియో డిస్ట్రిబ్యూటర్ మరియు బిసిఎం 9 అధినేత రామిశెట్టి కార్తీక్ మాతృమూర్తి రామిశెట్టి ఆదిలక్ష్మి అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె మృతి పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎటపాక మండల నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదిలక్ష్మి భౌతికకాయాన్ని వైఎస్సార్సీపీ నాయకులు శుక్రవారం సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆదిలక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ, ఎటపాక మండల సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడు గొంగడి వెంకటరామిరెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి), ఎటపాక మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, ఇంటలెక్చువల్ మండల విభాగం అధ్యక్షుడు కురినాల విజయ్ కుమార్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ఘనంగా అంగన్ వాడి ఉత్సవం..



**సంజామల =సెప్టెంబర్:25 ప్రజా జ్యోతి** బనగానపల్లె నియోజ కవర్గం సంజామల మండలంలోని అంగన్ వాడి సెంటర్ ఒకటి నందు అంగన్ వాడి ఉత్సవం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల సూపర్వైజర్ జి.శాంత పాల్గొనడం పాల్గోన్నారు . తదనంతరం సూపర్వైజర్ శాంతా మాట్లాడుతూ తల్లులకు పోషణ,మాతృ సంరక్షణ,టీకాలు, మహిళా సంకే ్షమము, కుటుంబ సంక్షేమం గురించి వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు తల్లులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర పాఠశాలలో ఘనంగా మోదీ 75వ జన్మదిన వేడుకలు



**సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జీ శ్రీనివాస్ నాయుడు** కూడేరు మండల కేంద్రం లోని సంగమేశ్వర పాఠశా లలో భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడు కల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్ర మాన్ని బీజేపీ మండల అధ్య క్షుడు బి. గోపాల్, బిజెపి ప్రతినిధి మలోబులు, పాఠశాల కరస్పాండెంట్ కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులతో కలిసి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు కూడా సామాజిక సేవ, దేశభక్తి, పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవ శోభతో కళ కళ లాడిన పోడూరు అంగన్వాడి కేంద్రం.



**పోడూరు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 25.** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాల ప్రజా సేవ సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా సిడిపిఓ ఇందిర ఆదేశాల మేరకు పోడూరు మార్కెట్ సెంటర్ లోని అంగన్వాడి కేంద్రం శుక్రవారం ఉత్సవ కార్యక్రమం తో కళ కళ లాడుతూ పండగ వాతావరణం నెలకొంది. కూటమి నాయకులు అతిధులుగా హాజరు కాగా ఏసి డిపిఓ పి నాగరత్నం మాట్లాడుతూ అంగన్వాడీ లబ్ధిదారులకు అంగన్వాడి సేవలు, పథకాల గురించి తెలియాలని ఈ కార్యక్రమం లో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. సూపర్వైజర్ హసీనా అంగన్వాడి సెంటర్లో గర్భిణీ బాలింతలకు ఇచ్చే సరుకుల నాణ్యత, వారు తీసుకోవలసిన పౌష్టికాహారం, ప్రీస్కూల్ పిల్లలకి నేర్పే ఆటపాటలను వివరించారు. మండల టీడీపి అధ్యక్షులు రుద్రరాజు రమేష్ రాజు మాట్లాడుతూ అంగన్వాడి సేవలు ,పథకాల , మాతృ సంరక్షణ టీకాలు సామాజిక సేవలు గర్భిణీలు బాలింతలు వినియోగించుకోవాలన్నారు.అంగన్వాడీ లో పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం పిల్లల ఆరోగ్యానికి ఎదుగుదలకు ఉపయోగపడుతుందని మాజీ ఉప సర్పంచ్ యస్ జయరామ కృష్ణ అన్నారు. బీజేపీ నాయకులు గుత్తుల వెంకటేశ్వర్లు, గెద్దాడ ఆంజనేయులు తమ సందేశం వినిపించారు.అంగన్వాడీ కార్యకర్త నాగలక్ష్మి , సహాయకురాలు వెంకటలక్ష్మి ,ఎ ఎన్ ఎమ్ ,ఆశ కార్యకర్తలు లబ్దిదారులు ఈ ఉత్సవం లో పాల్గొన్నారు.

## కొండ్రాజుపేట కాజ్వే పై వరద

**-10 గ్రామాలకు రాకపోకలు స్తంభన**



**కూనవరం,,సెప్టెంబర్25. ప్రజా జ్యోతి** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం ప్రభావంతో గోదావరి,శబరి పరివాహక ప్రాంతాల్లో కురిసినభారీ వర్షాలకు వరద ముంపు పొంచి ఉం దని చింతూరు ఐటీడీఏ పీవో శుభం నోక్వల్ అధికారులను అప్రమత్తం చేశారు.ముంపు ప్రాంతాల్లో ప్రజలు నది దాటకుండా ఉండేందుకు పై అధికారుల ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బందిని మోహరించారు.కొండ్రా జుపేట కాజ్వేపై వరద నీరు ప్రవహిం చడంతో సుమారు 10 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.పై అధికారుల ఆదేశాలతో ఏఎస్ఐ సింహాచలం,కానిస్టేబుల్ రాజు అక్కడే ఉండి ప్రజలను నది దాటవద్దని హెచ్చరిస్తున్నారు.

## డీఎంఎఫ్ నిధులతో శంఖవరంలో 590 మీటర్ల రోడ్డు నిర్మాణం - ఎమ్మెల్యే చొరవకు పర్వత సురేష్ కృతజ్ఞతలు



**శంఖవరం: సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** శంఖవరం గ్రామ ప్రజలు గుంతల రహదారితో ఎదుర్కొం టున్న ప్రధాన సమస్యను పరిష్కరిం చేందుకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ డీఎంఎఫ్ నిధుల నుండి రూ.1 కోటి 50 లక్షలు మంజూరు చేయించారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్ తెలిపారు. శంఖవరంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం డీఎంఎఫ్ నిధులతో 590 మీటర్ల మేర గుంతలు పడిన ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఆర్థిక భారంతో ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుంటుందని, శంఖవరం సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతోనే నిధులు మంజూరయ్యాయని అన్నారు. గ్రామం మీదుగా వెళ్తున్న టిప్పర్ల సమస్యకు బైపాస్ రహదారి ప్రణాళికలు సిద్ధం చేశామని, రైతులు భూసేకరణకు సహకరిస్తే త్వరలోనే పరిష్కారమవుతుందన్నారు. మొత్తం రహదారికి రూ.7 కోట్ల ప్రణాళికకు ఆర్థిక శాఖ ఆమోదం లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చింతనీడి కుమార్, టీడీపీ నేతలు దాసరి బాబూరావు, బొర్రా లచ్చబాబు, బైరా శ్రీరామ్మూర్తి, పడాల సతీష్, బొర్రా వాసు, జట్లా శ్రీను, బొర్రా వర ప్రసాద్, రౌతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత గ్రామాల్లో అధికారుల పర్యటన





- సింగూరు గ్రామంలో వరద పరిస్థితుల పరిశీలన
- గ్రామస్తులకు పలు సూచనలు చేసిన ఎంపీడీవో ఎస్. వాసుదేవరావు,తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల
- తుఫాన్ ప్రభావిత గంట్రేడు గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు
- ప్రజలకు వైద్య సేవలు అందించిన తాడివలస పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ అనూష, డాక్టర్ కె. నవీన్

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పొందూరు మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీడీవో ఎస్. వాసుదేవరావు,తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల పర్యటించారు. సింగూరు, మొదల వలస, లైదాం, గంట్రేడు, గోకర్ణపల్లి, పెనుబర్తి, తాడివలస, బొడ్డేపల్లి, కొంచాడ తదితర గ్రామాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.ముఖ్యంగా వరద ప్రభావిత సింగూరు గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో ఎస్. వాసుదేవరావు గ్రామస్తులతో మాట్లాడి, ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీశారు. వరదల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని తెలి పారు.గ్రామాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నామన్నారు.

**వైద్య శిబిరం ఏర్పాటు :**
పొందూరు మండలం గంట్రేడు గ్రామంలో తుఫాన్ ప్రభావం నేపథ్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితులను పరిశీలిస్తూ, అవసరమైన వైద్య సేవలను అందించారు. ఈ శిబిరంలో తాడివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యులు డాక్టర్ అనూష, డాక్టర్ కె. నవీన్ పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. తుఫాన్ పరిస్థితుల్లో ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని, అనారోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదిం చాలని సూచించారు.

# నైపుణ్యంతోనే యువతకు కొత్త అవకాశాలు

**వ్యవసాయ అనుబంధ రంగాల్లో విస్తరిస్తున్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి**





**బాపట్ల సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వ్యవసాయ విద్యను ఆధునిక సాంకేతికతతో అనుసంధానం చేస్తూ యువతకు కొత్త ఉపాధి మార్గాలను చూపాల్సిన అవసరం ఉందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో వస్తున్న మార్పులను అందిపుచ్చుకునేలా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. బాపట్ల సూర్యలంక రోడ్డులోని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ వ్యవసాయ కళాశాలలో నిర్వహించిన యువత భవితకు భరోసా కార్యక్రమంలో లోక్‌సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత ఉపాధి రంగంలో విద్యార్హతలతో పాటు నైపుణ్యాలకు ప్రాధాన్యత పెరుగుతోం దన్నారు. యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురు చూడకుండా తమకు ఉన్న నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకునే దిశగా ముం దుకు సాగాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి, నైపుణ్యా భివృద్ధికి సంబంధించి పలు కార్యక్రమాలను అమలు చేస్తు న్నాయని తెలిపారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెరుగు తున్న నేపథ్యంలో అగ్రికల్చర్, అలైడ్ రంగాల్లో యువతకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ అవకాశాలను గుర్తించి తమ భవిష్యత్తుకు అనుగుణంగానైపుణ్యాలను పెంపొందించుకో వాలనిసూచిం చారు. యువతను సమర్ధవం తమైన పౌరులుగా తీర్చిది ద్దేందుకు అవసరమైన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. బాపట్ల ప్రాంత అభివృద్ధితో పాటు విద్యార్థులు, యువతకు అవసరమైన వసతులు, అవకాశాల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికా రులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, కూటమి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రైతులకు పప్పుచెనగ తెల్ల కుసుమలు

# పొద్దుతిరుగుడు విత్తనాలు 80% రాయితీతో ఇవ్వాలి



**సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జీ శ్రీనివాస్ నాయుడు :-** వజ్రకరూర్ మండల ఎమ్మార్వో గారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఎమ్మార్వో గారిని కలిసి రైతుల సమస్యలను వివరించడం జరిగింది రబీ సీజన్లో వజ్రకరూరు మండల రైతులకు పప్పు శనగ తెల్ల కుసుమలు మరియులిప్రొద్దుతిరుగుడు విత్తనాలు 80% రాయితీతో రైతులకు ఇవ్వాలని కోరడమైనది అనంతపురం జిల్లాలో లక్ష ఎకరాల్లో పప్పుచెనగ సాగు అవుతుందీ అందులో ప్రధానంగా ఉరవకొండ ప్రాంతంలో వజ్రకరూరు మండలంలో ఈ పప్పు సెనగ పంటనులి పండించడం జరుగుతుంది రబీ సీజన్ మొదలైనప్పటికీ రైతులకు విత్తనాలు ఇవ్వడంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది పప్పు సెనగ పంపిణీ పై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటిలికార్యచరణ చేపట్టలేదు ప్రస్తుతం వర్షాలు కురడంతో రైతులు పప్పుచెనుగ విత్తనాలకు ఎదురు చూస్తున్నారు ఈ ప్రభుత్వం అధికారులు తక్షణమే 80% రాయితీతో పప్పుచెనుగ తెల్లలికుసుమ పొద్దు తిరుగుడు విత్తనాలు ఇచ్చి సకాలంలో రైతులను ఆదుకోవాలని కోరడ మైనది రైతులకు విత్తనాలు అందించలేని పక్షం లో రైతులను అన్ని వర్గాల వారిని కలుపుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు ఉద్యమాలు చేస్తామని హెచ్చ రిస్తున్నాం.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సోమ శేఖర్ రెడ్డి బిసి సెల్ నియో జకవర్గం అధ్యక్షుడు డిష్. సురేష్ మండల ఉపాధ్యక్షుడు ఉస్మాన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లెల జగదీష్ టౌన్ అధ్యక్షులు రవికాంత్ రెడ్డి సీనియర్ నాయకులు కొనకొండ్ల గోవిందు రాకెట్ల బాబు రఘుపతి నెట్టికల్లు.ఆది హోతూరు విజయ్ రాము నాయక్ అనంత్ కుమార్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేబ్రోలులో ఘనంగా ‘అంగన్వాడీ ఉత్సవం’





**ప్రధాని మోడీ 25 ఏళ్ల ప్రజాసేవ సందర్భంగా కార్యక్రమం**

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోని ఆరవ అంగన్వాడీ కేంద్రంలో ‘అంగన్వాడీ ఉత్సవం’ కార్యక్రమాన్ని శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ సి.డి.పి.ఓ దుర్గాదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాల పాటు అందించిన ప్రజాసేవను పురస్కరించుకుని ఈ ప్రత్యేక ఉత్సవాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సి.డి.పి.ఓ దుర్గాదేవి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను తల్లులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు పూర్తి స్థాయిలో వివరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రభుత్వ సామాజిక సేవా కార్యక్రమాలను కేవలం గణాంకాల రూపంలోనే కాకుండా, లబ్ధిదారుల నిజమైన అనుభవాలను సమాజం ముందుకు తీసుకురావడానికి ఇది ఎంతగానో తోడ్పడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ ఉత్సవాలు షెడ్యూల్ ప్రకారం ప్రతి అంగన్వాడీ కేంద్రంలో మూడు రోజుల పాటు కొనసాగుతాయని వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ విద్యార్థి తల్లి అయిన ఎలమంచిలి శివగంగా పార్వతిని ప్రత్యేకంగా సత్కరించారు. అలాగే, అంగన్వాడీ సేవలను గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు సకాలంలో అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న అంగన్వాడీ కార్యకర్త లోక. వెంకటరవణమ్మను అధికారులు, తల్లులు కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం కేంద్రంలో అందు తున్న సేవలపై పలువురు తల్లిదండ్రులు తమ సానుకూల అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ కార్యక్ర మంలో ఐసిడిఎస్ సి.డి.పి.ఓ సిహెచ్.ఎస్.కె. దుర్గాదేవి, జీఎంఎస్కే మంగదేవి, బత్తుల శ్రీను, కోళ్ళబోయిన గంగా రావు, ఆరోగ్య కార్యకర్తలు, తల్లిదండ్రులు , చిన్నారులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలన

- తుఫాన్ ప్రభావంతో 1758 ఎకరాల్లో పంటలు ముంపు
- వరి, మొక్కజొన్న పంటలకు నష్టం
- వరద నీరు తగ్గిన వెంటనే ఎకరాకు ఎం.ఓ.పి, యూరియా వినియోగించాలి
- రైతులకు సూచనలు అందజేసిన ఏ .ఓ ఎం శ్రీనివాస్ బాబు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో పొందూరు మండలంలో పంటలు ముంపునకు గురైనట్లు మండల వ్యవసాయశాఖ అధికారి ఎం శ్రీనివాస బాబు ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ మేరకు గోరింట ,కింతలి , బొడ్డేపల్లి ,పలు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించారు. అనంతరం మండలంలో మొత్తం 1,758 ఎకరాల పంటలు ముంపునకు గురైనట్లు గుర్తించారు.ఇందులో వరి పంట 1,481 ఎకరాలు, మొక్కజొన్న పంట 277 ఎకరాలు ఉన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా ముంపునకు గురైన వరి పంట పొలాల్లో వరద నీరు పూర్తిగా తగ్గిన వెంటనే పంటకు తిరిగి బలం చేకూరేలా ఎకరాకు 15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (ఎం.ఓ.పి), 10 కిలోల యూరియా సమంగా జల్లుకోవాలని రైతులకు సూచించారు. పంట నష్టంపై ప్రాథమిక అంచనాలు రూపొందించినట్లు, రైతులు వ్యవసాయశాఖ సూచనలను పాటించి పంట సంరక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఏ.ఓ తో పాటు ఏ.ఈ.ఓ ప్రవీణ్ , రైతులు ,మండల వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వరద ప్రభావిత గ్రామాల్లో ముందస్తు వైద్య శిబిరాలు

వైద్య పరీక్షలు.. ఉచిత మందుల పంపిణీ




**కూనవరం సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** కూనవరం: మండలంలోని వరద ప్రభావిత గ్రామాల ప్రజలకు సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ కల్పించేందుకు కూటూరు ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ముందస్తు వైద్య శిబిరాలు నిర్వహించారు. కూటూరు ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాళ్లగూడెం, బొజ్జరాయిగూడెం గ్రామాల్లో వైద్యాధికారి డా. శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బంది సూచించారు. ముఖ్యంగా శుద్ధమైన తాగునీటిని వినియోగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం వంటి జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను ఆశ్రయించి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం బి. రాజమ్మ, హెల్త్ అసిస్టెంట్ కె. రాము, ఆశా కార్యకర్త బి. శారద, అంగన్వాడీ కార్యకర్త బి. రేణుక తదితరులు పాల్గొన్నారు.

## పోషణతో ఆరోగ్యం... మంచి భవిష్యత్తు ఉంది... ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల..

అవగాహన కల్పిస్తున్న సూపర్వైజర్ సుశీల..




**చాగలమర్రి , సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి న్యూస్);** మాతృ సంరక్షణ, శిశు అభివృద్ధి, మహిళా సాధికారత సాధించేందుకు పోషణ ఎంతో అవసరం అని పోషణతో భవిష్యత్తులో మంచి ఆరోగ్యం కలిగి ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల అన్నారు. శుక్రవారం 9వ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వరకు ప్రతి కేంద్రంలో మూడు రోజులపాటు నిర్వహించాలన్నారు. భారత ప్రధాని ప్రారంభించిన సేవా సంకల్ప అభియాన్ ద్వారా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. టీకాలు బాల్య వివాహాల నివారణ, పోషన్ పక్వాడ, తల్లిదండ్రుల సమావేశాలు, ఆరోగ్య సమస్యలు, మానవ అక్రమ రవాణా నివారణ, పిల్లలు మానసిక ఒత్తిడికి గురికాకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రీ స్కూల్ కార్యకలాపాలు, మిషన్ వాత్సల్య, పీఎంఈవై, మాతృత్వ సేవలు, పోశన్ ట్రాకర్ తదితరములు అంగన్వాడి టీచరు అవగాహన కల్పిస్తారని సూపర్వైజర్ తెలిపారు.

# ముంపు బాధితులకు అండగా గుండ్ర సుబ్బారావు





**సొంత ఖర్చులతో ఉచితంగా కూరగాయల కిట్ల పంపిణీ**

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**తుపాను ప్రభావంతో గొల్లప్రోలులోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ముంపు బాధితులకు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు అండగా నిలిచారు. వరద నీటితో ఇళ్ల చుట్టూ నీరు చేరి బయటకు రాలేని పరిస్థితుల్లో ఉన్న బాధితులకు తన సొంత ఖర్చులతో కూరగాయల కిట్లను సిద్ధం చేసి శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు. ముంపు ప్రాంతాల్లో పర్యటించిన గుండ్ర సుబ్బారావు బాధితుల ఇబ్బందులను తెలుసుకున్నారు.

నిత్యావసరాలు, కూరగాయలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి, స్వయంగా కూరగాయల కిట్లను ఏర్పాటు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో బాధితుల ఇళ్ల వద్దకే వెళ్లి గడపగడపకు కిట్లను అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్వీఎస్ఎన్ వర్మ, పిఠాపురం ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. గుండ్ర సుబ్బారావు మాట్లాడుతూ, తుపాను కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కూరగాయలు, నిత్యావసరాలు అందక ఎవరూ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో తన వంతు సాయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు. ఆపద సమయంలో తమ ఇళ్ల వద్దకే వచ్చి కూరగాయల కిట్లు అందజేయడంపై ముంపు బాధితులు సంతోషం వ్యక్తం చేశారు.

# అర్నాబ్ తుఫాను నష్టం గొల్లప్రోలు మండలంలో నీట మునిగిన పంటలు





**ప్రాథమికంగా 3,622 ఎకరాల్లో పంట నష్టం అంచనా**

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** అర్నాబ్ తుఫాను కారణంగా గొల్లప్రోలు మండలంలో కురిసిన భారీ వర్షాలు, సొంత గడ్డ కాలువ ఉధృతి వల్ల వేలాది ఎకరాల్లో పంట నీట మునిగింది. మండలంలోని గొల్లప్రోలు, లక్ష్మీపురం, సీతానగరం, చేబ్రోలు, విజయనగరం, మల్లవరం గ్రామాల్లో పంట పొలాలు పూర్తిగా జలమయమయ్యాయి. ఈ పంట నష్టాన్ని పిఠాపురం సహాయ వ్యవసాయ అధికారి పి.స్వాతి, మండల వ్యవసాయ అధికారి కె.వి.వి. సత్యనారాయణ బృందం శుక్రవారం పరిశీలించి, ప్రాథమిక అంచనా వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ అధికారి పి.స్వాతి మాట్లాడుతూ.. తుఫాను ప్రభావంతో కురిసిన అధిక వర్షాలు, కాలువ నీరు పొంగిపొర్లడం వల్ల మండలంలో భారీగా పంట నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం.. వరి 3,112 ఎకరాలు, ప్రత్తి 345 ఎకరాలు, మొక్కజొన్న 150 ఎకరాలు, అపరాలు 15 ఎకరాలు చొప్పున మొత్తం 3,622 ఎకరాల్లో పంట నీట మునిగినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ ప్రాథమిక అంచనా నివేదికను వెంటనే ఉన్నతాధికారులకు పంపిస్తామని, ప్రభుత్వం ద్వారా నష్టపోయిన రైతులను త్వరితగతిన ఆదుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఆమె రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.వి.వి. సత్యనారాయణ, రైతు సేవా కేంద్రాల సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు పిఠాపురం నియోజకవర్గంలో 115 ఎకరాల్లో తోటపంటలకు నష్టం





**గొల్లప్రోలు మండలంలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఉద్యాన అధికారి సోమ రాజశేఖర్**

**పిఠాపురం(ప్రజా జ్యోతి)**ఈ నెల 23, 24 తేదీలలో కురిసిన భారీ వర్షాలు, వీచిన బలమైన ఈదురుగాలుల కారణంగా పిఠాపురం నియోజకవర్గంలో ఉద్యాన పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో పిఠాపురం నియోజకవర్గ ఉద్యాన అధికారి వై. సోమ రాజశేఖర్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ చి. ప్రభాస్ లతో కలిసి శుక్రవారం గొల్లప్రోలు మండలంలోని దుర్గాడ, చెబ్రోలు, తాటిపర్తి, చెందుర్తి గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు.తాటిపర్తి గ్రామంలో నీట మునిగిన టమాటా, పచ్చిమిర్చి, అరటి, బొప్పాయి, కాకరకాయ, కాకినాడ కూర (దొండ), ఆకాకర పంటలను వారు నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారి రైతులకు పలు సూచనలు చేశారు. పొలాల్లో నిలిచిన నీటిని వెంటనే బయటకు పంపించేలా డ్రైనేజీ ఏర్పాటు చేసుకోవాలని, గాలికి పడిపోయిన అరటి, పందిరి పంటలకు స్టేకింగ్ ఇవ్వాలని కోరారు. వర్షాలు తగ్గిన తర్వాత ఉద్యాన శాఖ సూచించే పంట సంరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు వివరించారు.

**ప్రాథమిక నష్టం వివరాలు 25-09-2026 నాటికి**

నియోజకవర్గంలో మొత్తం 115.64 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లగా, 95 మంది రైతులు నష్టపోయినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. గొల్లప్రోలు మండలం 68.69 ఎకరాలు 60 మంది రైతులు, పిఠాపురం మండలం 29.65 ఎకరాలు 21 మంది రైతులు,యు. కొత్తపల్లి మండలం 17.30 ఎకరాలు 14 మంది రైతులు. కూరగాయలు 64.25 ఎకరాలు 57 మంది రైతులు, అరటి: 46.46 ఎకరాలు 34 మంది రైతులు. బొప్పాయి 4.94 ఎకరాలు 4 మంది రైతులు ఈ ప్రాథమిక నష్టం వివరాలను ఇప్పటికే ప్రభుత్వానికి సమర్పించామని ఉద్యాన అధికారి సోమ రాజశేఖర్ తెలిపారు. కాకినాడ జిల్లా ఉద్యాన అధికారి ఆదేశాల మేరకు విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి పంట నష్టం నమోదు ప్రక్రియను వేగవంతం చేశారని ఆయన పేర్కొన్నారు.

## వరద బాధితులకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ భోజన సాయం



**చింతూరు: సెప్టెంబర్ 25 ప్రజాజ్యోతి ప్రతినిధి రాజు పూసం** వరదల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. వరద ప్రభావిత ప్రాంతాల్లోని బాధితుల కోసం ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసి అందించారు. వరదల కారణంగా సాధారణ జీవనం స్తంభించి, ఆహారం కోసం ఇబ్బందులు పడుతున్న బాధితులకు భోజనం అందించడం ద్వారా ట్రస్ట్ సేవా కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు ఆహారం, అవసరమైన సహాయాన్ని అందిస్తూ అండగా నిలవడమే తమ లక్ష్యమన్నారు.వరద పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు.. ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో బాధితులకు భోజన సదుపాయం కల్పిస్తామని జమాల్ ఖాన్ తెలిపారు. వరదలు కొనసాగినన్ని రోజులు ఈ భోజన సేవలను నిరంతరాయంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు.భోజన సాయం అందించిన జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్‌కు వరద బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతాంగానికి కొండంత అండ మన పవన్ కళ్యాణ్
# జనసేన పార్టీ ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్

**పిఠాపురం నియోజకవర్గ వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండో రోజు కూడా విస్తృతంగా పర్యటించిన ఓదూరి కిషోర్**

**రాయవరం, ఏకే మల్లవరం, లక్ష్మీపురం గ్రామాల్లో దెబ్బతిన్న పంటల పరిశీలన.. రైతులకు భరోసా**




**పిఠాపురం: (ప్రజా జ్యోతి)** తుఫాన్ ప్రభావంతో పిఠాపురం నియోజకవర్గంలో ముంపునకు గురైన వరద ప్రభావిత ప్రాంతాల్లో జనసేన పార్టీ ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్ రెండో రోజు కూడా విస్తృతంగా పర్యటించారు. నియోజకవర్గంలోని రాయవరం, ఏకే మల్లవరం, లక్ష్మీపురం గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను ఆయన స్వయంగా పరిశీలించారు. కష్టాల్లో ఉన్న అన్నదాతలను కలిసి, వారి బాధలను అడిగి తెలుసుకుంటూ, ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఓదూరి కిషోర్ మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జనసేన ప్రభుత్వం, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటాయని స్పష్టం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు, వారికి న్యాయం చేసేందుకు మన పిఠాపురం ఎమ్మెల్యే,ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నిరంతరం శ్రమిస్తున్నారని, పవన్ కళ్యాణ్ ఉన్నారనే భరోసాతో రైతులు ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.రైతు సంక్షేమమే జనసేన పార్టీ ధ్యేయమని, తుఫాన్ కష్టాల నుంచి అన్నదాతలు కోలుకునే వరకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. తుఫాన్ వచ్చిన, వర్షం వచ్చిన నిరంతరం ప్రజల్లో ఉంటూ, వరద సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఓదూరి కిషోర్ సుడిగాలి పర్యటన పట్ల స్థానిక రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పర్యటనలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొంగి ప్రవహిస్తున్న శబరి, సీలేరు, సోకిలేరు నదులు





**ఆంధ్ర ఒరిస్సా రాష్ట్రాల మధ్య స్తంభించిన రాకపోకలు**

**జలదిగ్బంధంలో 10 గ్రామపంచాయతీలు**

**చింతూరు సెప్టెంబర్ 25ప్రజాజ్యోతి ప్రతినిధి పూసం రాజు** గత మూడు రోజులుగా తుఫాను కారణంగా కురుస్తున్న వర్షాలకు శబరి, సీలేరు, సోకిలేరు నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఛత్తీస్గడ్ రాష్ట్రంలో కురిసిన వానలకు శబరి నది పరుగులు పెడుతుంది. అలాగే ఒరిస్సాలో కురుస్తున్న వానలకు సీలేరు జలాశయం నుండి డొంకరాయికి, ఆచటి నుండి శబరి నదిలోకి మీరు విడుదల చేస్తున్నారు . చింతూరు నుండి ఒరిస్సా వెళ్లే (326) జాతీయ రహదారి చింతూరు-కుయిగురు గ్రామాల మధ్య నీటిలో మునిగిపోవడంతో ఆంధ్ర- ఒరిస్సా రాష్ట్రాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. ఒరిస్సా వెళ్లాల్సిన లారీలను చట్టి గ్రామంలోనే నిలుపుదల చేశారు. అలాగే చింతూరు నుండి విఆర్ పురం వెళ్లే మార్గంలో చింతూరు ఒడ్డు కు - చింతూరుకు వరద ప్రవాహం ఎక్కువ అవ్వడంతో రాకపోకలు నిలిచిపోయాయి. చింతూరు సంతపా కల గృహ యజమానులు తమ సామాన్లను వాహనాల్లో పెట్టి జాతీయ రహదారిపై భద్రపరచుకున్నారు కోళ్ల షాపుల సముదాయం వైపు, లారీ ఆఫీస్ వెనుక వైపు కు శబరి నది ప్రవాహం చేరి ఇళ్లు మునిగి పోవడం తో ఖాళీ చేసి ప్రజలు రక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారు. చింతూరు- ముకునూరు మధ్య సోకిలేరు, జల్లి వారి గూడెం వాగు, అడవి వెంకన్న గూడెం వాగు, అన్నవరం వాగు పొంగి ప్రవహిస్తున్నాయి. వరద చుట్టుముట్టడంతో కల్లేరు, పెద్ద సీతనపల్లి, ముకునూరు, కుందులూరు, మట్టపల్లి, చింతరేవుపల్లి, అడవి వెంకన్నగూడెం, రామవరం, ఎ జి కోడేరు గ్రామపంచాయతీల లోని సుమారు 50 గ్రామాలు పైగానే జలదిగ్బంధంలో ఉన్నాయి. జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ శుభమ్ నొక్వాల్ , తాసిల్దార్ అర్జున్ రావు లు అప్రమత్తమై ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లవలసిందిగా మైక్ లో అనౌన్స్మెంట్ చేశారు.



ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందజేస్తున్నారు. బాలింతలను ముందుగానే ఆసుపత్రులకు తరలించారు. వర్షం కారణంగా పాఠశాలకు సెలవు ప్రకటించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడు లైన్లను పర్యవేక్షిస్తున్నారు.

# డోన్(ఏపీజేపీఎస్) లీగల్ అడ్వైజర్‌గా శివరామకృష్ణ నియమితులయ్యారు,



**డోన్ ( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 25** నంద్యాల జిల్లా డోన్ టౌన్ నందు శుక్రవారంఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితి ఆఫీసు నందు ఏపీజేపిఎస్,నాయకుల అధ్యక్షతన,కమిటీ సభ్యులు సమక్షంలో జర్నలిస్టుల లీగల్ అడ్వైజర్ గా లాయర్ శివరామకృష్ణ నునియమించడం జరిగినది, ఈ సమావేశంలో జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యలు, హక్కుల పరిరక్షణ, న్యాయపరమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు.లాయర్ శివరామకృష్ణ మాట్లాడుతూ,జర్నలిస్టులు విధులు నిర్వహించే క్రమంలో ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఎదురైనా, వాటిని చట్టపరంగా పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని న్యాయవాది శివరామకృష్ణ తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు చట్టపరమైన అండగా నిలుస్తానని, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితికి నన్ను లీగల్ అడ్వైజరగా ఎన్నుకున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉన్నదని తెలిపారు.లీగల్ అడ్వైజర్‌గా నియమితులైన శివరామకృష్ణను ఏపీజేపీఎస్ నాయకులు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు, పాత్రికేయులు ఆయనకు అభినందనలు తెలిపారు. అనంతరం ఏపీజేపీఎస్ నాయకులు మాట్లాడుతూ.. జర్నలిజం వృత్తిలో భాగంగా జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని వెంటనే యూనియన్ దృష్టికి తీసుకురావాలని తెలిపారు సమస్యనుబట్టి న్యాయపరమైన సలహాలు, సహకారం అందించే విధంగా లీగల్ అడ్వైజర్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.జర్నలిస్టులపై అనవసర ఒత్తిళ్లు, వేధింపులు లేదా విధి నిర్వహణలో ఎదురయ్యే ఇతర సమస్యల పరిష్కారానికి సంఘం తరఫున అండగా నిలుస్తామని నాయకులు స్పష్టం చేశారు. జర్నలిస్టుల హక్కులు, వృత్తి స్వేచ్ఛ, భద్రతకు సంబంధించిన అంశాల్లో సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఏపీజేపీఎస్‌ను మరింత బలోపేతం చేస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నియోజకవర్గ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఏపీజేపీఎస్ రాష్ట్ర, అధ్యక్షులు శివరామయ్య చారి ఉపాధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి విజయ్, సహాయ కార్యదర్శి ప్రసాద్ యాదవ్ రాష్ట్ర కోశాధికారి జయకర్, కమిటీ సభ్యులు యాగంటి, రంగన్న డోన్ నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు జెర్మియా కార్యదర్శి సుధాకర్, కోశాధికారి శ్రీనివాస్ యాదవ్, అంజి కమిటీ సభ్యులు తోపి రెడ్డి కృష్ణ రెడ్డి,రంగారెడ్డి సురేంద్ర, లక్ష్మన్న,ఈ ఏన్ రాజు, గోపికృష్ణ, ప్రవీణ్, బబ్లు, కిషోర్,వలసల సుధాకర్ కృష్ణ, ఎన్ శ్రీనివాసులు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టిక్ ట్యాంక్ ద్వారా రోడ్డుపై నీటిని పంపింగ్

**గుంతకల్లు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పురపాలక సంఘం డోనుముక్కల రోడ్డు నందు వర్ష పు నిరు నిలబడి ప్రజలకు ఇబందిగా ఉన్నందున వల్ల వెంటనే సెప్టిక్ ట్యాంక్ ద్వారా నీటిని పంపింగ్ చేసి క్లియర్ చేస్తున్న పనులను మునిసిపల్ కమిషనర్ లక్ష్మీదేవి, మునిసిపల్ ఇంజనీర్ ఇంతియాజ్ మరియు శానిటరీ ఇన్స్పెక్టర్ భాషా, రవి పర్యవేక్షించారు.



## కొట్టుకుపోయిన కల్వర్టు ను వెంటనే నిర్మించాలి

- ఎఐకెఎంఎస్ డిమాండ్-



**బుట్టాయగూడెం సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):-** బుట్టాయిగూడెం,జీలుగుమిల్లి మండల సరిహద్దులో కొట్టుకుపోయిన కల్వర్టును వెంటనే నిర్మాణం చేపట్టాలని ఎఐకెఎంఎస్ జిల్లా నాయకురాలు వెట్టి భారతి డిమాండ్ చేశారు. మండలంలోని వేపులపాడులో శుక్రవారం భారతి మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వేపులపాడు వద్ద బుట్టాయిగూడెం మండలం నుంచి జీలుగుమిల్లి మండలాన్ని వెళ్లే రహదారి కల్వర్టు కొట్టుకుపోయిందన్నారు.కల్వర్టు కొట్టుకపోవడం వల్ల అనే గ్రామాల ప్రజలు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు.ఈ రహదారి అటు తెలంగాణ రాష్ట్రాన్ని కలుపుకుంటూ,విలీనం మండలాలకు వెళుతుందని ఆమె తెలిపారు.నాలుగు మండలాల గిరిజన ప్రాంతాలను కలిపే ఈ రహదారి గిరిజనులకు చాలా ఉపయోగపడుతుందని దీనిపై ప్రభుత్వ అధికారులు,ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి కల్వర్టు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్ వీరమ్మ,పొడియం దేవమ్మ, చోడెం బుచ్చమ్మ, చోడెం చుక్కమ్మ, మహ్మద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## తాడుతో బిగించి యువకుడి హత్య

**తండ్రి, అన్న అరెస్ట్**



**బేతంచర్ల, సెప్టెంబరు 25(ప్రజా జ్యోతి)**రంగాపురం గ్రామానికి చెందిన గంప ఎల్ల రమేష్ (23) హత్య కేసులో అతని తండ్రి గంప లింగన్న, అన్న గంప శివనారాయణను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు సీఐ డి.వెంకటేశ్వరరావు గురువారం వివరాలు వెల్లడించారు. సెప్టెంబరు 17న ఉదయం 11.30 గంటల సమయంలో మద్దిలేటి స్వామి రోడ్డులోని కాశిరెడ్డి నాయన ఆశ్రమం సమీపంలో రమేష్‌ను తండ్రి, అన్న కలిసి తాడుతో గొంతు బిగించి హత్య చేసినట్లు సీఐ తెలిపారు. హత్యకు ఉపయోగించిన తాడును నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.పోలీసుల దర్యాప్తులో.. రమేష్ మద్యానికి బానిసై నిత్యం తల్లిదండ్రులు, అన్నతో గొడవపడేవాడని, వారిని దూషించడంతోపాటు దాడి చేసేవాడని తేలినట్లు సీఐ తెలిపారు. ఈ క్రమంలో కుటుంబంలో ఏర్పడిన విభేదాల నేపథ్యంలో రమేష్‌ను హత్య చేసినట్లు వెల్లడించారు. నిందితులిద్దరినీ అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచామని, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## పాము కాటు గురైన వైసిపి నాయకుని పరామర్శించిన వైసిపి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి



**గుంతకల్లు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు మురళి పాము కాటుకు గురై గుంతకల్లు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి ఆసుపత్రికి వెళ్లి మురళిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసు కుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఆర్. ఖలీల్, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు బాబురావు యాదవ్, సత్తార్ అంజి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నెల్లిపాకలో నేలకొరిగిన భారీ వృక్షం

**రహదారిపై విరిగిపడ్డ దశాబ్దాల నాటి వేప చెట్టు**

**శ్రమించి తొలగించిన విద్యుత్ సిబ్బంది, స్థానికులు**




**ఎటపాక, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో గురువారం రాత్రి వీచిన పెనుగాలులు, కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారిపై ఉన్న భారీ వృక్షం నేలకొరిగింది. భద్రాచలం-కూనవరం ప్రధాన రహదారిలోని 'మీ-సేవ' కేంద్రం సమీపంలో దశాబ్దాల చరిత్ర కలిగిన పురాతన వేప చెట్టు ఒక్కసారిగా కుప్పకూలింది. చెట్టు రహదారికి అడ్డంగా పడిపోవడంతో విద్యుత్ తీగలు తెగిపడి ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భద్రాచలం నుంచి కూనవరం వెళ్లే ప్రధాన మార్గం కావడంతో ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయి రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. అర్ధరాత్రి వేళ ఈ ఘటన జరగడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానిక యువకులు, గ్రామస్తులు వెంటనే రంగంలోకి దిగారు. తెగిపడిన విద్యుత్ తీగలను సరిచేసి, రహదారికి అడ్డంగా ఉన్న భారీ కొమ్మలను గొడ్డళ్లు, రంపాలతో శ్రమించి తొలగించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి రాకపోకలను పునరుద్ధరించారు. సకాలంలో స్పందించి చెట్టును తొలగించి, రవాణా ఇబ్బందులు తప్పించిన విద్యుత్ సిబ్బందికి, స్థానికులకు ప్రయాణికులు, వాహనదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గుమ్మలూరులో రోడ్డుకు అడ్డంగా కూలిన వృక్షము తొలగింపు.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 25.** పోడూరు మండలంలో తుఫాను కారణంగా వాయు గుండము అధిక వర్షములు వలన వాటిల్లిన ఆటంకాలను, ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్న తహసీల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ శుక్రవారం మండలం లో పర్యటించారు. తుఫాను భారీ వర్షాల వలన పోడూరు – గుమ్మలూరు రోడ్డులో రోడ్డుకు అడ్డంగా కూలిన నిద్ర గన్నేరు వృక్షమును ప్రోక్లైన్ తో రోడ్డు మీదనుండి తొలగింపచేసి వాహనాల రాకపోకలను పునరుద్ధించారు. మరియు వద్దిపర్రు గ్రామంలో నక్కల డ్రైను వంతెన వద్ద ప్రవాహానికి అడ్డుగా ఉండి పేరుకుపోయిన తూడును ప్రోక్లైన్ల ద్వారా తొలగింపచేసి నీటి ప్రవాహానికి అవరోధం ఏర్పడకుండా చేశారు. కొన్ని చోట్ల పాక్షికంగా దెబ్బతిన్న నివాస గృహాలను పరిశీలించారు. పెనుమదంలోని దిద్దే రాజేశ్వరి సిమెంట్ రేకుల ఇల్లు. గుమ్ములూరు లోని దొంగ జయలక్ష్మి తాటి ఆకుల ఇల్లు పోడూరు లోని బొక్క ముత్యాలరావు పెంకుటిల్లు పైకప్పు భాగము కూలిపోవటం, పాక్షికంగా దెబ్బ తినటం పరిశీలించారు. తుపాను ప్రభావం తగ్గేవరకూ అప్రమత్తంగా ఉండాలని గ్రామ రెవిన్యూ అధికారులను తహసీల్దార్ ఆదేశించారు.

## ప్రజల సమస్యలు తీర్చడం కోసమే ప్రజా దర్బార్ నిర్వహించాము

: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ నారాయణ స్వామి, రాష్ట్రం మార్క్ ఫెడ్ డైరెక్టర్ కేసీ హరి ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలనుండి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజలకు అందుబాటులో ఉండేందు కు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం ది అని తెలిపారు. ప్రజలు తమకు ఏదైనా సమస్య ఉంటే అర్జీ రూపంలో తనకు తెలియజేస్తే మీ సమస్య పరిస్కారం చేస్తామని ఇక్కడే తీరే సమస్య అయితే వెంటనే సంబంధిత అధికారితో మాట్లాడి పరిష్కారం చేస్తామని తెలిపారు, దీర్ఘ కాలిక సమస్యలను పార్టీ ఆఫీస్ కి పంపడం జరుగుతుంది అని తెలిపారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రతి వారం నిర్వహిస్తామని కచ్చితంగా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు పట్టణ మరియు మండల పట్టణ మరియు మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు మరియు అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉత్సవ్ లో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి




**నందవరం, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి ):** సోమలగూడూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా నిర్వహించిన అంగన్‌వాడీ ఉత్సవ్‌లో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. కేంద్రంలో అందిస్తున్న పోషకాహారం, తల్లీ--బిడ్డల ఆరోగ్య సేవలు, టీకాలు, మహిళా ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులను శాలువాలతో సన్మానించారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లీ--బిడ్డల ఆరోగ్యం, పోషణ కోసం అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సఫర్నిజ బేగం, అంగన్‌వాడీ సిబ్బంది, లబ్ధిదారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కాలనీకి తాగునీటి సౌకర్యం

**బేతంచెర్ల:సెప్టెంబర్ 25,(ఆంధ్రపత్రిక)** మండలంలోని ఆర్.బుక్కాపురం గ్రామ పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురం రైల్వే స్టేషన్ సమీపంలో నివసిస్తున్న 20 కుటుంబాలకు తాగునీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రాంతంలో సుమారు 20 ఏళ్లుగా నివసిస్తున్న కుటుంబాలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తమ సమస్యను బుక్కాపురం గ్రామ టీడీపీ నాయకులు, కాలనీవాసులు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే



స్పందించి కాలనీలో బోరు ఏర్పాటు చేయించారు. బోరు వేయడంతో సుమారు మూడు అంగుళాల నీరు లభించినట్లు స్థానికులు తెలిపారు.తాగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# నాగలదిన్నెలో ఎన్ఆర్ఎల్ఎం బృందం పర్యటన





### చేనేత మహిళల సమస్యలపై ఆరా.

### సి ఎఫ్ సి ఏర్పాటుకు పరిశీలన

**నందవరం, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి ):** జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్( ఎన్ఆర్ఎల్ఎం)బృందం నందవరం మండలం నాగలదిన్నెలో పర్యటించింది. గ్రామంలోని పొదుపు సంఘాల చేనేత మహిళలతో సమావేశమై, తరతరాలుగా చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారు ఎదుర్కొంటున్న సమస్యలను బృంద సభ్యులు అడిగి తెలుసుకున్నారు. చేనేత వృత్తి ద్వారా మరింత ఆదాయం పొందేందుకు తమకు ఎలాంటి సహకారం అవసరమో మహిళలను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు స్థిరమైన ఆదాయం కల్పించే ఉద్దేశంతో కామన్ ఫెసిలిటీ సెంటర్ (సిఎఫ్ సి) ఏర్పాటు చేయడానికి గ్రామంలోని అనుకూల పరిస్థితులను పరిశీలించారు. పొదుపు సంఘాల మహిళలతో పాటు మాస్టర్ వీవర్లతోనూ చేనేత వృత్తికి సంబంధించిన సమస్యలు, అవసరాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో (ఎన్ఆర్పిఎస్) బృంద సభ్యులు నీలేందు ముఖర్జీ, గౌతమ్ మజుందార్, విజయవాడ ఎస్ఇఆర్పి నాన్‌ఫార్మ్ పి ఈ కుమారస్వామి, ఎం బి ఓ ఎల్ డిజైనర్ హరివూపాల్, ప్రకాష్ ఎఫ్ ఈ, నందవరం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గోవిందమ్మ, కార్యదర్శి లక్ష్మి, ఏపీఎం రాఘవేంద్ర, సీసీస్ సభ్యులు వసుంధర, ముక్కన్న, మల్లేష్, చెన్నమ్మ, వివో ఏ ఎస్ శేఖర్, మునీర్, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం విజయవంతంగా నిర్వహణ



**గుంతకల్లు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని పీపీ యూనిట్ వైద్యుల ఆధ్వర్యంలో శుక్రవారం గుంతకల్‌లో విజయవం తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు నులి పురుగుల నివారణ, అల్బెండజోల్ మాత్రల ఉపయోగాలు మరియు ప్రాముఖ్యత గురించి వైద్యులు అవగాహన కల్పించారు. అలాగే పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు చేతులను సరైన పద్ధతిలో ఎలా శుభ్రంగా కడుక్కోవాలి, వ్యక్తిగత పరిశుభ్రత, శుభ్రమైన నీటిని వినియో గించడం మరియు పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలను వివరించారు.నులిపురుగుల వల్ల పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, బలహీనత వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని, ఆరోగ్య శాఖ సూచనల మేరకు డీవార్మింగ్ కార్యక్రమంలో భాగంగా అల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా నులిపురుగుల సమస్యను నివారించవ చ్చని వైద్యులు తెలిపారు. పిల్లల ఆరోగ్యం, శారీరక ఎదుగుదల మరియు విద్యాభ్యాసాన్ని మెరుగు పరచడంలో డీవార్మింగ్ కార్యక్రమం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన వైద్యులు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది మరియు సంబంధిత శాఖల సిబ్బందికి అధికారులు అభినందనలు తెలిపారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం....

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం





**నందవరం, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి ):**మండల పరిధిలోని టీ.సోమలగూడూరు గ్రామంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తో కలిసి ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మొదటగా నూతన స్వర్ణ గ్రామ సచివాలయం, మిట్టసోమాపురం రోడ్డులో ఎంపీపీపీ పాఠశాల నూతన తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం జుమ్మా మసీద్, శ్రీ బీరప్ప స్వామి ఆలయాలను సందర్శించి ప్రార్థనలు నిర్వహించి, ఆశీర్వాదాలు తీసుకున్నారు. తదుపరి పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.40 లక్షల విలువైన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు ఎస్సీ కాలనీ రోడ్, కొట్టాల (ఆంజనేయ స్వామి ఆలయం), మఠం రోడ్ ప్రాంతాల్లో భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, అన్నదాత సుఖీభవ, ముఖ్యమంత్రి సహాయనిధి వంటి సంక్షేమ పథకాలతో పాటు రూ.1.40 కోట్ల విలువైన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టామని తెలిపారు. అలాగే గ్రామానికి సాగునీరు, తాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు."ప్రతి గ్రామంలో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం" అని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బీవీ ఎంపీ పార్టీ నాయకులతో కలిసి విందు భోజనం చేశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ, ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ అధ్యక్షులు, ఎంపీడీఓ, ఎంఆర్ఓ, స్వర్ణ సచివాలయ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు, మండల అధ్యక్షులు, నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులకు నేలకొరిగిన విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ

**– మండల ఏ.ఈ సుధీర్ నేతృత్వంలో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**ఇటీవల సంభవించిన తుఫాన్ ప్రభావంతో ఈదురుగాలులకు పొందూరు మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తమై పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. శనివారం నాటికి పిల్లలవలస , గోకర్ణపల్లి, తోలాపి దల్లవలస ఆల్మాజీ పేట తో పాటు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు. మండల విద్యుత్ శాఖ ఏఈ సుధీర్ నేతృత్వంలో సిబ్బంది రంగంలోకి దిగి, తుఫాన్ కారణంగా కూలిపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన స్తంభాలను ఏర్పాటు చేశారు.అనంతరం విద్యుత్ లైన్లను పునరు ద్ధరించి ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరాను అందుబాటులోకి తీసుకువచ్చారు. తుఫాన్ సమయంలో విద్యుత్ అంతరాయంతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలకు అధికారులు వేగంగా స్పం దించి పనులు పూర్తి చేయడంతో ఉపశమనం లభించింది. విద్యుత్ సరఫరా పునరుద్ధరణపై ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏఈ సుధీర్ మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నా మని తెలిపారు. తుఫాన్ ప్రభావంతో ఏర్పడిన విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది అప్రమత్తంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.

## పదో రోజుకు చేరిన వీఆర్ఏల నిరసన



**కంబదూరు సెప్టెంబర్ :25 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కంబదూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు చేపట్టిన నిరసన శుక్రవారం పదో రోజుకు చేరుకుంది. ఏపీ వీఆర్ఏల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు విధులను బహిష్కరించిన వీఆర్ఏలు ప్లకార్డులు చేతబట్టి నిరసన కొనసాగించారు.ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ తమకు పే స్కేల్ అమలు చేయాలని, అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలుగా నియమించడంతో పాటు అర్హులైన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పలువురు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## సాంకేతిక ఆధారాలతో చోరీల ఛేదన



**బాపట్ల సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో వరుస చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను చందోలు పోలీసులు అరెస్టు చేసి, వారి నుంచి సుమారు 30 లక్షల రూపాయల విలువైన బంగారం, వెండి వస్తువులతో పాటు రెండు పల్సర్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, ఐపీఎస్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను ఆయన వెల్లడించారు.సీసీ కెమెరాలు, టవర్ లొకేషన్లు, వాహనాల కదలికలను విశ్లేషిస్తూ దర్యాప్తు చేపట్టిన పోలీసులు రెడ్డిపాలెం సెంటర్ వద్ద ఈ నెల 24న రాత్రి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. నిందితులు వీరంకి జానకి సతీష్‌బాబు (25), వీరంకి దావీదు (32)గా గుర్తించినట్లు పేర్కొన్నారు.విచారణలో చందోలు పరిధిలో మూడు, భట్టిప్రోలు, నగరం, ఆదవులదీవి, అవనిగడ్డ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఒక్కో చోరీకి సంబంధం ఉన్నట్లు గుర్తించారు. వారి నుంచి 182 గ్రాముల బంగారం, 1.050 కిలోల వెండి, రెండు పల్సర్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.ప్రధాన నిందితుడు సతీష్‌బాబుపై గతంలోనూ చోరీ కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 2023లో చుండూరు మండలం దిండుపాలెం, యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట, నల్గొండ జిల్లా తిప్పర్తి ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు. ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్, ఇతర వ్యసనాలతో ఏర్పడిన ఆర్థిక ఇబ్బందుల కారణంగా చోరీలకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు ఎస్పీ పేర్కొన్నారు.కేసు దర్యాప్తును బాపట్ల డీఎస్పీ సీహెచ్ చంద్రమౌళి, బాపట్ల రూరల్ సీఐ బి.హరికృష్ణ, చందోలు ఎస్ఐ కె.మాధవరావు పర్యవేక్షించారు. హెడ్‌కానిస్టేబుల్ వి.శ్రీనివాసరావు, కానిస్టేబుళ్లు డి.సోమయ్య, వై.పీటర్, హోంగార్డు వై.రామకృష్ణ దర్యాప్తులో కీలకంగా వ్యవహరించారు. పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించి నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.

## యర్రవరంలో పంట నష్టంపై క్షేత్రస్థాయి పరిశీలన చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ

--రైతులకు పంటనష్టం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ

--ఆర్డీఓ కృష్ణమూర్తితో కలిసి దెబ్బతిన్న పంట పొలాల పరిశీలన



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ఆర్డీఓ కె కృష్ణమూర్తితో కలిసి పరిశీలించారు. పంట పొలాల్లో చేరిన వరదనీటి ఉద్ధృతిని, పంటలకు జరిగిన నష్టాన్ని పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తుఫాను కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం తరఫున పంటనష్టం అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సత్యప్రభ హామీ ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని సూచించారు.రైతులకు అండగా ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు, బొదిరెడ్డి గోపి, పెంటకోట మోహన్, మండల తహసీల్దార్ కె కీర్తి, ఎంపీడీవో రామరాజు వర్మ, ఏవో రాజేష్, హెచ్‌వో దివ్యశ్రీ, స్థానిక నాయకులు బస్సా మహాలక్ష్మి ప్రసాద్, మైరాల కనకారావు, గంగిరెడ్ల మణికంఠ, పసల సూరిబాబు, అవసరాల సూర్య ప్రకాశ్‌రావు, సూతి బాబులు, బ్యాంక్ రాజు, నూకతాటి ఈశ్వరుడు, పసల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆగని దందా గోవులపై వ్యాపారం కసాయి వాళ్లకు అమ్ముతున్న వైనం!



**కౌతాళం, సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** కౌతాళం నుంచి కర్ణాటకకు తరలిస్తున్న పవిత్రంగా భావించే గోమాతలపై కొందరు స్వార్థపరుల వ్యాపారం యథేచ్ఛగా సాగుతోంది. చట్టాలు ఎన్ని ఉన్నా, పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా క్షేత్రస్థాయిలో గోవుల అక్రమ రవాణా, విక్రయాల దందా అడ్డులేకుండా కొనసాగుతోంది. వివరాల్లోకి వెళితే కౌతాళం మీదుగా కర్ణాటక కు గోవులను తరలిస్తున్నారు నమ్మించి మోసం చేస్తున్న వ్యాపారస్తులు కొందరు రైతుల నుంచి,అమాయకుల నుంచి పాడి పశువుల పేరిట గోవులను కొనుగోలు చేసి, వాటిని గుట్టుచప్పుడు కాకుండా కసాయి ఖానాలకు తరలిస్తున్నారు.రాత్రి వేళల్లో కంటైనర్లు, డీసీఎంలలో మూగజీవాలను ఇరుకుగా,క్రూరంగా బంధించి సరిహద్దులు దాటిస్తున్న ఉదంతాలు రోజూ ఎక్కడో ఒకచోట వెలుగుచూస్తూనే ఉన్నాయి. ఈ అక్రమ దందా వెనుక పెద్ద నెట్‌వర్క్ పనిచేస్తోందని, తక్కువ ధరకు ఆవులను కొని, మాంసం వ్యాపారులకు భారీ ధరలకు విక్రయిస్తూ కొందరు రూ. లక్షలు గడిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఈ రవాణా ఎక్కువగా సాగుతోంది. గోరక్షక దళాలు,పోలీసులు అక్కడక్కడా వాహనాలను పట్టుకుంటున్నా వ్యాపారానికి శాశ్వతంగా అడ్డుకట్ట పడటం లేదు. చట్టాలను మరింత కఠినతరం చేయాలని, చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కార్యకర్తల అభిప్రాయం మేరకే జడ్పీ.టి.సి. ఎం.పీ.టీ.సీ అభ్యర్థుల ఎంపిక. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు సూచన.

ఏకగ్రీవ నిర్ణయాలకు తావులేదు.



**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 25. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకుని పార్టీ అధిష్టానం సూచనల మేరకు మండల కమిటీ నాయకులు. పార్టీ కార్యకర్తల సూచనల మేరకే తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేసే ఎం.పీ.టీ.సీ.జడ్పిటిసిల అభ్యర్థులు ఎంపిక జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేసే ఎం.పీ.టీ.సీలు జడ్పిటిసి అభ్యర్థుల ను అధిష్టానం సూచన.సలహాలు నిబంధనలు పరిగణ లోకి తీసుకొని కార్యకర్తలు స్థానిక నాయకులు అభిప్రాయం మేరకే అభ్యర్థుల ఎంపిక ప్రక్రి య జరుగుతుందని అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు శు క్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. వ్యక్తిగతంగా ఎటువంటి నిర్ణయాలు తీసుకోవ డం జరగదని విషయం ప్రతి ఒక్క కార్యకర్త. నాయకుడు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తల అభిప్రాయం సూచనలు. సలహాలు కోరుతూ త్వరలో సమావేశం నిర్వహించడం జరుగుతుంద నిసమావేశంలో అభిప్రాయాలు వెల్లడించవచ్చని అధ్యక్షుడు సూచించారు.

# తుఫాను బాధిత రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి





**- తండ్యాంలో దెబ్బతిన్న బొప్పాయి తోటలను పరిశీలించిన వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త చింతా రవికుమార్**

**పొందూరు ప్రజాజ్యోతి న్యూస్ :**ఇటీవల సంభవించిన తుఫాను కారణంగా నష్టపోయిన పంటలను, బాధిత రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ డిమాండ్ చేశారు. శు క్రవారం నాడు పొందూరు మండలం మొదలవలస బొడ్డేపల్లి సింగూరు,తండ్యాం గ్రామాల్లో తుఫాను ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్న బొప్పాయి తోటలను, నీట మునిగిన పంట పొలాలను స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు.

**నేలకొరిగిన బొప్పాయి చెట్లు.. రైతులకు తీవ్ర నష్టం :**

తుఫాన్ ఈదురుగాలులకు నేలమట్టమైన బొప్పాయి చెట్లను దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. ఎకరాల కొద్ది పెట్టుబడులు పెట్టి సాగుచేసిన బొప్పాయి పంటలు తుఫాన్ ధాటికి పూర్తిగా దెబ్బతినడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు చింతాడ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడి కూడా తిరిగి రాని పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోయారు.

**నష్టపోయిన ప్రతీ రైతుకు నష్టపరిహారం అందించాలి:**

ఈ సందర్భంగా చింతాడ రవికుమార్ మాట్లాడుతూ తుఫాను కారణంగా రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నారని, పెట్టుబడి కూడా రాని పరిస్థితిలో మనోవేదనకు గురవుతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపోయిన బొప్పాయి తోటలను పరిశీలించి, పంట నష్టం అంచనాలను నమోదు చేయాలని కోరారు. నష్టపోయిన ప్రతి రైతుకు హెక్టారుకు తగిన పరిహారం అందించి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**రైతులకు అండగా ఉంటాం: చింతా రవికుమార్**

వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని, నష్ట పోయిన రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని చిం తాడ రవికుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సా ర్సీపీ జిల్లా అధికార ప్రతినిధి చింతాడ సత్యప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి బొడ్డేపల్లి గంగాధర్ పైడి నాగభూషణ్ సింగూరు తేజేశ్వర రావు గూనాన కృష్ణ సిం గూరు తేజేశ్వర రావు వడగా మోహన్, సూర ఆనంద్ మండల వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో కూటమి బలోపేతానికి జోకా విజయ్ కుమార్ అడుగులు

-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌తో మర్యాదపూర్వక భేటీ



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** జగ్గంపేట నియోజకవర్గంలో కూటమి బలోపేతానికి జనసేన నాయకుడు జోకా శ్రీనివాస్ విజయ్ కుమార్‌తో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ భేటీ అయ్యారు. రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఈ మర్యాదపూర్వక సమావేశం జరిగింది. కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది జోకా శ్రీనివాస్ విజయ్ కుమార్ ఇటీవల జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిన విషయం తెలిసిందే. జనసేనలో చేరిన అనంతరం తొలిసారిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌ను విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని రాజకీయ పరిస్థితులు, పార్టీ కార్యక్రమాలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించా రు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, జగ్గంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయా నికి ప్రతి కార్యకర్త సమన్వయంతో కష్టపడి పనిచేయాలని విజయ్ కుమార్‌కు సూచించారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, రాజుపాలెం వంటి గ్రామాల నుంచి విద్యావంతులు, న్యాయవాదులు కూటమిలోకి రావడం శుభ పరిణామమని పేర్కొన్నారు. కూటమి పార్టీల మధ్య సమన్వయం, ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మాజీ సర్పంచ్ గంధం ఈశ్వర రావు, మాజీ ఎంపీటీసీ, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోడే దొరబాబు, కణిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులు అందరూ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**గుంతకల్లు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** పాఠశాల విద్యార్థులు అందరూ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ఆరోగ్య సమస్యలు మరియు రక్తహీనత నుంచి పిల్లలను కాపాడేందుకు ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని సూచించారు. విరేచనాలు వంటి ఆరోగ్య సమస్యల వల్ల పిల్లలు తరచూ బడికి దూరమవు తుంటారని, సరైన పోషకాహారం శరీరానికి అందించి, మంచి ఎత్తు, బరువు మరియు బలం పెరగాలంటే ఈ మాత్రలు వేసుకోవడం అత్యంత అవసరం అన్నారు. ఉపాధ్యాయులు మరియు ఆరోగ్య సిబ్బంది సమక్షంలో ప్రతి విద్యార్థికి వ్యక్తిగతంగా మాత్రలు అందించి, వారు వేసుకునేలా (మింగేలా) చూస్తారని, ఎవరూ కూడా మాత్రలను పక్కన పడేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటారని, ఈ మాత్రల వల్ల ఎటువంటి ఇబ్బంది ఉండదని, ఇవి సురక్షితమైనవన్నారు. పిల్లలు చదువుతో పాటు క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ వంటి క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని, పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజనాన్ని బాగాతిని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి జి.ఎన్.ఎస్.రెడ్డి, ఇంచార్జి తహసీల్దార్ పుణ్యవతి, ఎంపీడిఓ దేవదాసు, ఆర్బికే పిఓ డాక్టర్ విష్ణుమూర్తి, మెడికల్ ఆఫీసర్ నవీన్ కుమార్, ఎంఈఓ, పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ఒక్క నెల ఒక్క నియోజకవర్గం నాలుగు గ్రామాల ప్రోగ్రాంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కలెక్టర్ ఓ ఆనంద్



**గుంతకల్లు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలం నాగసముద్ర గ్రామం లో ఏర్పాటుచేసిన ఒక్క నెల ఒక్క నియోజకవ ర్గం నాలుగు గ్రామాల సందర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, మరియు రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ శ్రీ వెంకట శివుడు యాదవ్ హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే కి, కలెక్టర్కు నాగసముద్ర గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ పరిధిలో రైతులు, భూ యజమాను లు ఎదుర్కొంటున్న సుదీర్ఘ భూ సమస్యలను స్థానిక స్థాయిలోనే వేగంగా పరిష్కరించేందుకు ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించ డం జరిగింది ?నాగసముద్రం గ్రామంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి సంబంధిం చిన వివరాలు, సమాచారం కింద ఇవ్వబడ్డాయి ?కార్యక్ర మ ముఖ్య ఉద్దేశం ?రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం మండల మరియు డివిజన్ ఆఫీసుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా అధికారులే నేరుగా గ్రామానికి వచ్చి సమస్యలు పరిష్కరించడం ?భూమి రికార్డుల సవరణలు ఈ-కేవైసీ వెబ్‌ల్యాండ్ మరియు అడంగల్ లోపా లు సరిదిద్దడం ?సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పారదర్శకంగా వేగవంతంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీవో మరియు మండల ఇన్చార్జి తాసిల్దార్, ప్రభుత్వ అధికారులు, నాగసముద్ర గ్రామ ప్రజలు గుంతకల్లు పట్టణం మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు హాజరు కావడం జరిగింది.

## బైపాస్ రోడ్డు నిర్మించాలంటూ రిలే నిరాహార దీక్షలు

**డిమాండ్ సాధించే వరకు పోరాటం:**

**గ్రామ అభివృద్ధి సేవా సంఘం అధ్యక్షులు మేకల కృష్ణ ...**



**శంఖవరం, సెప్టెంబర్ 25:** శంఖవరం గ్రామానికి బైపాస్ రోడ్డు నిర్మించాలనే డిమాండ్‌తో గ్రామ అభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి ఐదు రోజులపాటు శాంతియుత నిరాహార దీక్షలు ప్రారంభించారు. గ్రామంలో బైపాస్ రోడ్డు లేకపోవడంతో భారీ వాహనాలు ప్రధాన రహదారి మీదుగా రాకపోకలు సాగిస్తున్నాయని, దీంతో ప్రజలు, విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం అధ్యక్షులు మేకల కృష్ణ మాట్లాడుతూ.. గ్రామంలో బైపాస్ రోడ్డు నిర్మించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. లారీల రాకపోకలతో గ్రామంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడటంతో పాటు ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగితే గ్రామంలో ట్రాఫిక్ సమస్య తగ్గడంతో పాటు ప్రజలకు, వాహనదారులకు సౌకర్యం కలుగుతుందన్నారు. ప్రజల సమస్యను ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు తక్షణమే గుర్తించి బైపాస్ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు. డిమాండ్ పరిష్కారం అయ్యే వరకు శాంతియుతంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని మేకల కృష్ణ స్పష్టం చేశారు. ఈ నిరాహార దీక్షలకు గ్రామ ప్రజలు, యువకులు, వివిధ వర్గాల వారు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి సేవా సంఘం నాయకులు, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన జెడ్పీ బాధ్యతలు కలెక్టర్‌కు



**బాపట్ల సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి)** నూతనంగా ఏర్పాటైన బాపట్ల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్, జెడ్పీ ప్రత్యేక అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పాల్గొని కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు. అనంతరం జెడ్పీ కార్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్. గ్రామీణాభివృద్ధికి జెడ్పీ నిధులను సమర్ధవంతంగా వినియోగించడంతో పాటు కార్యాలయాన్ని ఆధునీకరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జెడ్పీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మొక్క నాటారు. అనంతరం కార్యాలయ పరిసరాలను పరిశీలించి మౌలిక వసతులపై అధికారులతో సమీక్షించారు. నిరుపయోగంగా ఉన్న వాహనాలు, పెట్రోల్ ట్యాంకులను తొలగించాలని, దెబ్బతిన్న ప్రహరీ గోడ స్థానంలో కొత్త గోడ నిర్మించి రంగులు వేయించాలని ఆదేశించారు. కార్యాలయం నుంచి ప్రధాన రహదారి వరకు బీటీ రోడ్డు నిర్మించాలని, వాహనాల పార్కింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఆవరణలో మొక్కలు నాటాలని సూచించారు. జిల్లా పరిషత్‌కు కేటాయించే నిధులను బాపట్ల జిల్లా అభివృద్ధికి వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు జరిగే వరకు ఆరు నెలలపాటు ప్రత్యేక అధికారి వ్యవస్థ కొనసాగుతుందని, అనంతరం ఎన్నికల ద్వారా జెడ్పీ పాలకవర్గం ఏర్పడుతుందన్నారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పంచాయతీల అభివృద్ధికి జెడ్పీ నిధులను వినియోగించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. జెడ్పీకి శాశ్వత కార్యాలయ భవనం నిర్మాణానికి స్థల కేటాయింపు, ఇతర ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. బాపట్ల జిల్లాకు ప్రత్యేకంగా జిల్లా ప్రజా పరిషత్ ఏర్పాటు కావడం గ్రామీణాభివృద్ధికి మరింత దోహదపడుతుందని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రజలకు సమర్థంగా చేరేలా జెడ్పీ వ్యవస్థ కీలకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ నూతన జెడ్పీతో జిల్లాకు ప్రత్యేకంగా అభివృద్ధి నిధులు అందుబాటులోకి వస్తాయని, రహదారులు, తాగునీరు, పంచాయతీల అభివృద్ధికి మరింత అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. కార్యాలయ ఆధునీకరణలో భాగంగా సిబ్బంది విభాగాల ఏర్పాటుతో పాటు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్వో లవన్న, ఆర్డీవో హరికుమార్, పంచాయతీరాజ్ ఈఈ సత్యనారాయణ, డీపీవో ప్రభాకర్‌రావు, ఎంపీడీవో బాబురావు, పురపాలక సంఘ డీఈ కృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభిమానుల సందడిలో విన్నకోట సురేష్ జన్మదిన వేడుకలు




**బాపట్ల సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జనసేన నాయకుడు, అఖండ ఫౌండేషన్ అధ్యక్షుడు విన్నకోట సురేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం బాపట్లలో ఘనంగా నిర్వహించారు. విజయలక్ష్మిపురంలోని ఆయన నివాసంలో జరిగిన కార్యక్రమానికి కూటమి నాయకులు, అభిమానులు, వివిధ రంగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై సురేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లోనూ అభిమానులు కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. జన్మదిన వేడుకల సందర్భంగా సురేష్ ఉదయమే శ్రీ క్షీర భావనారాయణ స్వామి, శ్రీ సోమేశ్వర స్వామి, శ్రీ సువర్చలా సమేత శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాపట్ల ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అఖండ ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం, పేద కుటుంబాలకు సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గతంలో విద్యాసంస్థల ద్వారా నిరుపేద విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పించడంతో పాటు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు, వైద్య అవసరాలున్న వారికి తనవంతు సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా ప్రత్యక్షంగా, సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలు తనకు మరింత బాధ్యతను పెంచుతున్నాయని, బాపట్ల ప్రాంత అభివృద్ధి, నిరుపేదల సంక్షేమం కోసం తన వంతు కృషి కొనసాగిస్తానని అన్నారు. కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ సభ్యులు, కూటమి నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

# మా స్థలం పై అసత్య ప్రచారాలు తగవు

- మాకు ఆధారాలు ఉన్న స్థలాన్నే మేము శుభ్రం చేసుకున్నాం
- మా పార్టీకి చెందిన నాయకులపై దృపచారం చేయడం తప్పు
- మాపై చేసిన ప్రచారాలకు పరువునష్టం దావా వేస్తాం
- మట్లి సహకార సొసైటీ చైర్మన్ అప్పలనేని నాగరాజ నాయుడు



**వీరబల్లి సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** మా స్థలానికి సంబంధించి అన్ని ఆధారాలు మా వద్ద ఉన్నాయి. ఆ స్థలాన్ని మేము ఇటీవల శుభ్రం చేసుకున్నాం. కానీ స్థలం మాది అని మా గ్రామానికి చెందిన తాంద్ర స్వామికొండ , ఆయన భార్య కళావతి ఇద్దరూ కొందరు వైసీపీకి చెందిన కార్యకర్తల ప్రోద్బలంతో ప్రతి రోజు దుష్ప్రచారం చేస్తున్నారు. వీడియోలు తీసి వైసీపీకి చెందిన వారి సహకారంతో సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తుండడం మాకు మనో వేదనను కలిగిస్తోంది. అందులో మా పార్టీకి చెందిన నాయకుల పేర్లు కూడా వాడుకుంటూ దుష్ప్రచారాలు చేస్తున్నారు. దీనిపై మేము పరువునష్టం దావా వేస్తాం. అని మట్లి సహకార సొసైటీ చైర్మన్ అప్పలనేని నాగరాజ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలో నేతాజీ కూడలి సమీపంలో అదే గ్రామానికి చెందిన గుదె వెంకట్రామ్ ప్రసాద్, యద్ధలపల్లి నంద కుమార్, సంతోష్, మరి కొందరితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాగరాజ నాయుడు మాట్లాడుతూ మా స్వగ్రామం వీరబల్లి మండలం మట్లి పెద్దూరులో నంబా నాగభూషణం, నంబా నగేష్ లకు చెందిన స్థలాన్ని వారి దగ్గర మా తండ్రి వెంకటసుబ్బయ్య 2002 సంవత్సరంలో కొన్నారు. అప్పటి నుంచి స్థలం మా అధీనంలోనే ఉన్నది. ఇటీవల మా అన్నదమ్ములం మాకు చెందిన ఆస్తిని బాగా పరిష్కారాలు చేసుకోవాలని నిర్ణయించి పెద్ద మనుషుల సమక్షంలో స్థలాన్ని మాతమ్ముడు అప్పలనేని నాగార్జున కు నేను ఈ నెల 11 వ తేదీన రాయచోటి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించాను. కానీ మా ఊరికి చెందిన తాంద్ర స్వామికొండ కుటుంబ సభ్యులు భూ వివాదం కారణంగా వారికి చెందిన ఆస్తులను కొన్ని ఏళ్లుగా బంజరు పెట్టుకున్నారు. తాంద్ర స్వామికొండ, ఆయన భార్య కళావతి ఇద్దరు గత కొన్ని రోజుల క్రితం మా ఇంటి దగ్గరకు వచ్చి మీ స్థలంలో కొద్ది రోజుకు చెత్త వేసుకుంటాం అని అడిగారు. మానవతా దృక్పథంతో మేము ఆలోచించి కొద్దిరోజులు వేసుకోండి అని చెప్పాము. ఇటీవల మా అన్నదమ్ములం బాగపరిష్కారం చేసుకునే క్రమంలో అక్కడ ఉన్న చెత్త దిబ్బను తీసివేయాలని తెలియజేయగా అలాగే తొలగిస్తాం అని భార్యాభర్తలు ఇద్దరు చెప్పారన్నారు. కానీ మాకు తెలియకుండా తాంద్ర స్వామికొండ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు అని తెలిసి మా స్థలంలో మేము శుభ్రం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కానీ కొందరు వైసీపీ కి చెందిన కార్యకర్తల ప్రోద్బలంతో మాపై కేసు పెట్టడమే కాకుండా విడియోలు తీయించి సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా మా పార్టీకి చెందిన నాయకులపై కూడా దుష్ప్రచారాలు చేస్తున్నారని, వారికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. మాకు చెందిన స్థలంలో మేము శుభ్రం చేసుకోవడం తప్పా మానవతా దృక్పథంతో కొద్ది రోజులు చెత్త వేసుకోండి అని చెప్పడం తప్పా అని అడుగుతున్నానన్నారు. మాపై, మా నాయకులపై తప్పుడు ఆరోపణలు, ప్రచారాలు చేసిన వారిపై పరువునష్టం దావా వేస్తామని తెలిపారు. అధికారులు సమగ్ర విచారణ చేపట్టి మాకు న్యాయం చేయాలని కోరుతున్నానన్నారు.

## స్వచ్ఛమైన బద్వేల్ కోసం మున్సిపల్ అధికారుల ప్రత్యేక చర్యలు




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బద్వేల్ పట్టణంలోని ఫోర్ రోడ్స్ సర్కిల్‌లో ఉన్న వినాయక మండపం పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ యం. కృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో మండపం పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ప్రజలు, భక్తులు అధికంగా సందర్శించే ప్రాంతాల్లో పారిశుధ్య ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా, తడి చెత్తను, పొడి చెత్తను వేర్వేరుగా అందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు సూచించారు. పండుగల సందర్భంగా ఉత్సవ ప్రదేశాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అవగాహన కల్పించారు. 'స్వభావ్ స్వచ్ఛత -- సంస్కార్ స్వచ్ఛత' అనే సందేశంతో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని, స్వచ్ఛమైన బద్వేల్ నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని మున్సిపల్ అధికారులు కోరారు. ఈ కార్యక్రమం లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇన్‌చార్జి జి. రమణయ్య, వార్డు పారిశుధ్య, పర్యావరణ కార్యదర్శులు, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, వార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శంఖవరంలో రిలే నిరాహార దీక్షకు బీజేపీ నాయకుల సంఘీభావం




**శంఖవరం: సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** శంఖవరం మీదుగా నిత్యం భారీ వాహనాల రాకపోకలతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలనే డిమాండ్‌తో చేపడుతున్న బైపాస్ రోడ్డు ఉద్యమం కొనసాగుతోంది. శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు ప్రత్తిపాడు నియోజకవర్గ బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. దీక్షా ప్రాంగణాన్ని సందర్శించిన ప్రత్తిపాడు నియోజకవర్గ బీజేపీ నాయకులు, కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షులు, ఏలూరు జిల్లా ఇన్‌చార్జి చిలుకూరి రామ్‌కుమార్ దీక్షలో పాల్గొంటున్న గ్రామ అభివృద్ధి సేవా సంఘం కమిటీ సభ్యులను కలిసి వారి డిమాండ్లను అడిగి తెలుసుకున్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణం ద్వారా శంఖవరం ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ తగ్గడంతో పాటు స్థానిక ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందని దీక్షా నిర్వాహకులు వివరించారు. ప్రజల దీర్ఘకాలిక సమస్య పరిష్కారం కోసం శాంతియుతంగా కొనసాగిస్తున్న రిలే నిరాహార దీక్షకు బీజేపీ నాయకులు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. బైపాస్ రోడ్డు డిమాండ్‌పై గ్రామ ప్రజలు, వివిధ వర్గాల నుంచి మద్దతు వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాయకులు, కార్యకర్తలు శంఖవరం అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కరువు మండలాలను ప్రకటించి రైతులను ఆదుకోవాలి

ఎండిపోయిన మామిడి తోటలను పరిశీలించిన సీపీఐ బృందం



**రాయచోటి సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా తీవ్రంగా నష్టపోతున్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, అర్హత ఉన్న మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం సంబేపల్లి మండలంలోని మోటకట్ల, నారాయణరెడ్డిపల్లి గ్రామాల్లో ఎండిపోయిన మామిడి చెట్లను సీపీఐ బృందం పరిశీలించింది. సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వర్షాలు సకాలంలో కురవకపోవడంతో మామిడి తోటలు ఎండిపోతున్నాయని, పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు తెలిపారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించి, నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని కోరారు. అలాగే తాగునీరు, సాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని కరువు పరిస్థితులను సమగ్రంగా అంచనా వేసి, నిబంధనల ప్రకారం అర్హత ఉన్న మండలాలను వెంటనే కరువు మండలాలుగా, ప్రకటించి యుద్ధపాదిపాదించిన సహాయక చర్యలు చేపట్టాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కత్తి సురేంద్ర, సంబేపల్లి మండల నాయకులు అశోక్, వెంకీ, తిరుమలయ్య, తదితరులు పాల్గొన్నారు

## పూర్తిగా శిథిలమైన తాడిపూడి రాగోలపల్లి మధ్య కాజ్‌వే

నిలిచిపోయిన రాకపోకలు

కార్యరూపం దాల్చని హామీలు



**తాళ్లపూడి, సెప్టెంబర్ 25, ప్రజాజ్యోతి న్యూస్** దశాబ్దాలుగా తాడిపూడి-- రాగోలపల్లి గ్రామాల మధ్య ప్రధాన రాకపోకలకు ఆధారంగా ఉన్న కొవ్వాడ కాలువ కాజ్‌వే ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకోవడంతో చుట్టుపక్కల ఆరు గ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గం మీదుగా నిత్యం ప్రజలు, రైతులు , స్కూల్ బస్సులు రాకపోకలు సాగిస్తుండగా కాజ్‌వే దెబ్బతినడంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నీళ్లు రోడ్డు పై ప్రవహించి వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి తద్వారా రైతులు పొలాల్లోకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. దీనికి శాశ్వత పరిష్కారం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కాజ్‌వే పరిసర ప్రాంతాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పొలాలు నీట మునిగాయి. కాలువలో నీటి ప్రవాహం పెరగడంతో కాజ్‌వే పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు, వ్యవసాయ ఉత్పత్తులను తరలించేందుకు ఇదే ప్రధాన మార్గం కావడంతో రహదారి దుస్థితి తీవ్ర ప్రభావం చూపుతోంది. గతంలో పంటలు నీట మునిగి రైతులు నష్టపోయిన సమయంలో ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తదితర నాయకులు, అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. కాజ్‌వే సమస్యనుపరిష్కరించడంతో పాటు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీలు ఇచ్చారు. అయితే ఆ హామీలు ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో కూడా కొవ్వాడ కాజ్‌వే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, ఎన్నికలు పూర్తయిన తరువాత కూడా సమస్య అలాగే ఉండిపోయిందని స్థానికులు పేర్కొంటున్నారు. సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా శాశ్వత పరిష్కారం చూపకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. కాజ్‌వేకు మరమ్మతులు చేయడంతో పాటు భవిష్యత్తులో వరదలు, భారీ వర్షాల సమయంలో రాకపోకలకు అంతరాయం కలగకుండా శాశ్వత ప్రాతిపదికన వంతెన నిర్మించాలని ఆరు గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే కాజ్‌వే పరిస్థితిని పరిశీలించి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలు, రైతుల రాకపోకలకు అత్యంత కీలకమైన ఈ మార్గాన్ని నిర్లక్ష్యం చేస్తే మరింత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ఇకనైనా ఇచ్చిన హామీలను అమలు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ప్రతి ఏటా కాస్త వర్షానికి పంట పొలాలు నీట మునిగిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. శాశ్వత పరిష్కారం చూపి పంటలు పాడవకుండా ఉండేవిధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా వెంకట సుబ్బారావు(కొండబాబు) మాట్లాడుతూ గతంలో ఎన్నికల హామీ ఇచ్చిన మాట వాస్తవమేనని దీనిపై మంత్రి మరియు ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని త్వరగా పరిష్కార మార్గం చూపే విధంగా పనులు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు

# గొల్లప్రోలు లో వరద బాధితులకు జనసేన నాయకులు అండ

**600 మందికి బిర్యానీ ప్యాకెట్లు, తాగునీటి పంపిణీ**

**ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితుల సమస్యలపై ఆరా**





**గొల్లప్రోలు, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** అర్నాబ్ తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గొల్లప్రోలు పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలు ఎస్ సి పేట, ఈ బి సి కాలనీ, సూరంపేట, శివాలయం మన్యం, కొత్త కాలనీ తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇళ్ల వద్దకు వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు ఆధ్వర్యంలో బస్సా చిట్టిబాబు, బలిరెడ్డి గంగబాబు తదితర నాయకులు బాధితులకు అండగా నిలిచారు. శుక్రవారం సూరిబాబు ఆధ్వర్యంలో సుమారు 600 మంది వరద బాధితులకు బిర్యానీ ప్యాకెట్లు, పంపిణీ చేశారు.జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మామిడాల సూరిబాబు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని ఈబీసీ కాలనీ, శివాలయమాన్యం, ఎస్సీ కాలనీ తదితర ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. వరద నీటితో నిండిన వీధుల్లో తిరుగుతూ ప్రతి ఇంటి వద్ద బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఇళ్ల నుంచి బయటకు రాలేని కుటుంబాలకు మామిడాల సూరిబాబు స్వయంగా భోజన ప్యాకెట్లు అందించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు తక్షణ ఆహారం, తాగునీరు అందించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మామిడాల సూరిబాబు మాట్లాడుతూ, ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. భారీ వర్షాలతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జనసేన నాయకులు, కార్యకర్తలు నిరంతరం అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బస్సా చిట్టిబాబు, బస్సా రాజా, బల్లిరెడ్డి గంగబాబు, మొగిలి వీరబాబు, తలారి శ్రీనివాస్, పేకేటి సుబ్రహ్మణ్యం, గండే కిరణ్, రెడ్డం వీరస్వామి, రావూరి వెంకటేష్, తలారి కామరాజు, బస్సా కాంబాబు, పంది శీను, బలిరెడ్డి నాని బాబు, నెమల రమేష్, మొగలి రాజా తదితర నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల హక్కులపై మౌనం ఎందుకు? అధికారులపై ఆరోపణలు వస్తే ప్రశ్నించే వారిపైనే ఎదురుదాడి ఎందుకు?



**మదనపల్లి సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** మదనపల్లి టమోటా మార్కెట్ ఎదురుగా ఉన్న జ్యోతి రావు పూలే విగ్రహం ఎదుట విద్యార్థి, యువజన సంఘాలు జేఏసీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు నరసింహ సర్వేపల్లి, తుమ్మల లవకుమార్ కె.మాధవ్ గంగరాజ్ మాట్లాడుతూ నిన్నటి దినం ఎంఈఓ , ఉపాధ్యసంఘాలు, మాట్లాడుతూ డిఇఓ ఎటువంటి అవినీతికి అక్రమాలకు పాల్పడలేదంటూ విద్యార్థుల సంఘాలు కొంతమంది నిరాదర ఆరోపణలు చేస్తున్నారని చెప్పడం చాలా దారుణం అన్నారు. నిజంగానే ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయుల సంక్షేమ కోసం ఎక్కడైనా మాట్లాడారా అని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి కంపులో కొట్టుమిట్టాడుతున్న డీఈఓ లాంటి అధికారులకు ఉపాధ్యాయ సంఘాలు ఎంఈఓ సంఘాలు ఉత్తమ అవార్డు ఎటువంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదని సర్టిఫికెట్ ఇచ్చి ప్రశంసించడం అంటే అటు ఉపాధ్యాయుల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయ సంఘాలు ఏ రోజు కూడా మా సమస్యల గురించి మాట్లాడమంటే మాట్లాడినటువంటి వాళ్లు ఈరోజు డీఈవో అవినీతి అక్రమాలపై ప్రశ్నించేటువంటి విద్యార్థి యువజన సంఘాలను పట్ల ఇలా వ్యవహరించడం చాలా బాధాకరమైన విషయమని ఉపాధ్యాయ వర్గాల్లో ఒక చర్చనీయాంశంగా ఉంది.ప్రధానంగా ఉపాధ్యాయ వర్గాల్లో చర్చిస్తున్న ప్రధాన అంశాలను కూడా పొందుపరుస్తున్నాం.

1. ఉపాధ్యాయ సంఘాలారా ఉపాధ్యాయుల కోసం పోరాడతారా? అధికారుల కోసం నిలబడతారా?
2. ఉపాధ్యాయుల ఇవ్వవలసిన బకాయిలపై మౌనం ఎందుకు ?అధికారులపై ప్రశ్నిస్తే అభ్యంతరం ఎందుకు?
3. ఉపాధ్యాయుల సమస్యలపై గొంతెత్తండిఆరోపణలపై విచారణను అడ్డుకోవద్దు జేఏసీ
4. విచారణ కోరడం తప్పా? వాస్తవాలు తేల్చడం తప్పా? ఉపాధ్యాయ సంఘాలకు జేఏసీ సూటి ప్రశ్న
5. ఉపాధ్యాయుల హక్కులువిద్యార్థుల భవిష్యత్తు ఎవరి ప్రయోజనాల కోసం మీ పోరాటం?
6. బకాయిలపై మౌనంఆరోపణలపై ప్రశ్నిస్తే వ్యతిరేకత: ఉపాధ్యాయ సంఘాల వైఖరిపై జేఏసీ ప్రశ్నలు వర్షం కురిపిస్తు న్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయుల కోసం మాట్లాడాల ని వారన్నారు. లేనిపక్షంలో డిఇఓ అవినీతి క్రమాల పైన విద్యార్థి సంఘాలతో పాటు కలిసి ఉద్యమించాలని కూడా కోరారు.

ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆఫ్రిద్, కమలాకర్ నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు గణేష్ రాయల్, సాయి కుమార్ రెడ్డి, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు తరుణ్, విశాల్, లిఖిత్, ఏఐఎస్ పి నాయకులు కిరణ్ కుమార్, ఏపీ జెఎసి భార్గవ్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తి







**చాగలమర్రి , సెప్టెంబర్ 25( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి పట్టణంలోని శ్రీ భారతి విద్యామందిరం పాఠశాలలో శుక్రవారం వందే మాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నమామి భారతం కార్యక్రమాలను నిర్వహించారు.మండల విద్యాశాఖ అధికారి -1 శేషశేయన రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని , పాఠశాల కార్యదర్శి రాచమడుగు చెంచు సుబ్బారావు గుప్తా పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల గౌరవాధ్యక్షులు మదళ్ళపల్లె సత్యనారాయణ మాట్లాడుతూ విద్యా భారతి అఖిల భారతీయ విద్యాసంస్థాన్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని భారతి విద్యామందిరం పాఠశాలలో ఈ రోజు పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు సామూహిక వందేమాతరం గానాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు మదళ్ళపల్లె సత్యనారాయణ , ఉపాధ్యక్షులు మేడా ప్రభాకర్ , సమితి ప్రబంధ కారిణి అధ్యక్షులు రాచమడుగు చెంచు సుబ్బారావు గుప్తా , పాఠశాల సలహా సమితి సభ్యులు దర్శన్ వల్లంకొండు , ప్రధానాచార్యులు ఎం.హెచ్.కె ప్రసాద్ , కాంతారావు , మాతాజీలు , తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై హోం మంత్రి దృష్టి

**అనకాపల్లి సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** మహిళల భద్రతకు సంబంధించిన చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం నక్కపల్లిలో పర్యటించారు. రాజయ్యపేట, నక్కపల్లి ప్రాంతాల్లో అభయ మహిళా భద్రత కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆమె ఆటో డ్రైవర్లు, ప్రజా రవాణా సిబ్బందితో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆటోలు, ఆర్టీసీ బస్సులకు అభయ భద్రతా స్టిక్కర్లను ఏర్పాటు చేశారు. అనంతరం నక్కపల్లి వద్ద ఆర్టీసీ బస్సును పరిశీలించి ప్రయాణికులతో మాట్లాడారు. మహిళలు ప్రయాణించే సమయంలో భద్రతకు తీసుకుంటున్న చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించే విధానంపై వివరాలు తెలుసుకున్నారు.ప్రజా రవాణా వ్యవస్థలో మహిళల భద్రతకు డ్రైవర్లు, సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని హోం మంత్రి వివరించారు. అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అభయ కార్యక్రమంపై గ్రామీణ ప్రాంతాల్లోనూ విస్తృతంగా అవగాహన కల్పించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు, నక్కపల్లి సీఐ మురళి, ఎస్సై సన్నీబాబు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆటో డ్రైవర్లు, స్థానికులు పాల్గొన్నారు.



## బద్వేల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం లో భాగంగా బద్వేల్ పురపాలక సంఘం పరిధిలోని సాయి విద్యానికేతన్ (నోబుల్ స్కూల్) పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యం. కృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇన్‌చార్జి జి. రమణయ్య పాల్గొని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నులిపురుగుల నివారణ చర్యల ప్రాధాన్యతను వివరించారు. నులిపురుగుల సంక్రమణను నివారించడం ద్వారా పిల్లల ఆరోగ్యం, శారీరక ఎదుగుదల మరియు పోషకాహార స్థితిని మెరుగుపరచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, భోజనానికి ముందు, మరుగుదొడ్డి వినియోగించిన అనంతరం చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. అదేవిధంగా పరిశుభ్రమైన ఆహారం, సురక్షితమైన తాగునీటిని వినియోగించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు నిర్వహిస్తున్న నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## లాస్ట్ బెంచ్ డైరీతో విద్యార్థుల్లో విలువలపై అవగాహన



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం శ్రీ మనీషా విద్యానికేతన్ హైస్కూల్ లో 'లాస్ట్ బెంచ్ డైరీ' చిత్ర బృందం శుక్రవారము అవగాహన కార్యక్రమం నిర్వహించింది. సినిమా ప్రమోషన్‌లో భాగంగా నిర్మాత రూపశ్రీ, కథ--స్క్రీన్‌ప్లే--దర్శకుడు చంద్రమౌళి, కథానాయకుడు శివరామశాస్త్రి అలియాస్ కొలిమి పకీరయ్య, పాఠశాల కరస్పాండెంట్ చైతన్య రెడ్డి విద్యార్థులతో మాట్లాడాతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మార్కులతో పాటు విలువలు, క్రమశిక్షణ, బాధ్యత, సంస్కారాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవం కలిగి ఉండాలని, సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని తెలిపారు. నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్ పౌరులని పేర్కొన్నారు.'మై స్కూల్--మై ఫ్రైడ్' భావన ఆధారంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యతలు, విద్యతో కూడిన విలువలను తెలియజేసే విధంగా 'లాస్ట్ బెంచ్ డైరీ' చలన చిత్రాన్ని రూపొందించినట్లు చిత్ర బృందం తెలిపింది. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రంగా రూపొందించిన ఈ సినిమాను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆదరించాలని కోరారు.కార్యక్రమంలో శ్రీ మనీషా విద్యానికేతన్ డైరెక్టర్ షైనీ పాఠశాల కరస్పాండెంట్ చైతన్య రెడ్డి ,ప్రధానోపాధ్యాయులు ఇమామ్ ఖాసీం,ఉపాధ్యాయునియులు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు,తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## జల్దాం-కత్తిపూడి బైపాస్ రహదారి నిర్మించాలి

**--మైనింగ్ భారీ వాహనాల నుంచి 13 గ్రామాల ప్రజలకు విముక్తి కల్పించాలి**

**--భారీ వాహనాలతో ప్రతి రోజు నరకయాతన..**

**--ప్రజల భద్రతకు తక్షణ చర్యలు చేపట్టాలి..**




**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** శంఖవరం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మేకల కృష్ణ, ఉపాధ్యక్షుడు గునపర్తి అపురూప్, బిజెపి నాయకుడు చిలుకూరి రామ్ కుమార్ రౌతులపూడి మండలం జల్దాం నుంచి శంఖవరం మండలం కత్తిపూడి వరకు బైపాస్ రహదారి నిర్మించి మైనింగ్ భారీ వాహనాల రాకపోకల నుంచి 13 గ్రామాల ప్రజలకు విముక్తి కల్పించాలని డిమాండ్ చేస్తూ శంఖవరంలో శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో శాంతియుత రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి.ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు దీక్షలు చేపడుతున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.దీక్షా శిబిరాన్ని బీజేపీ నాయకుడు చిలుకూరి రాంకుమార్ బీజేపీ శ్రేణులతో కలిసి సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం అధ్యక్షుడు మేకల కృష్ణ,ఉపాధ్యక్షుడు గునపర్తి అపురూప్,బీజేపీ నాయకుడు చిలుకూరి రాంకుమార్ మాట్లాడుతూ మైనింగ్ భారీ వాహనాల రాకపోకలతో 13 గ్రామాల ప్రజలు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాన రహదారిపై భారీ వాహనాలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుండటంతో ప్రజలు భయాందోళనల మధ్య ప్రయాణించాల్సి వస్తోందన్నారు.ముఖ్యంగా విద్యార్థులు,వృద్ధులు,ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.జల్దాం నుంచి కత్తిపూడి వరకు బైపాస్ రహదారి నిర్మిస్తే మైనింగ్ భారీ వాహనాలను గ్రామాల వెలుపల నుంచి మళ్లించే అవకాశం ఉంటుందని, తద్వారా 13 గ్రామాల ప్రజలకు ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం కలుగుతుందని తెలిపారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం బైపాస్ రహదారి నిర్మాణానికి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ నెల 29వ తేదీలోగా బైపాస్ రహదారి నిర్మాణంపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పర్వత రామకృష్ణ, పగడాల మోహన్ సన్యాసిరావు,గుద్దాటి నాగేశ్వరరావు,బుర్రా వీర వెంకట సత్యనారాయణ బొమ్మిడి సత్యనారాయణ,రేలంగి వెంకట సత్యనారాయణ,మొగలి శ్రీను,ములికి అప్పారావు, శంఖవరం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# తంబళ్లపల్లె నియోజకవర్గం లోని ఆరు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

**దళిత సంక్షేమ పథకాలు పై ప్రభుత్వంతో చర్చించాలి.**

**రైతు సంఘం, డిమాండ్**



**తంబళ్లపల్లె సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** తంబళ్లపల్లి నియోజకవర్గం కురబలకోట మండలంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గర ఉన్నటువంటి హర్ష గ్రాండ్స్ ఫంక్షన్ హాల్ నందు ఈరోజు ప్రజా దర్బార్ కార్యక్రమంలో రైతు సంఘం, దళిత హక్కుల పోరాట సమితి రైతు సమస్యలు మరియు దళిత సమస్యలపై తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శంకర్ యాదవ్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగమల్ల రంగారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాలలో కరువు విళయతాండవం చేస్తోందని ఖరీఫ్ సీజన్లో సకాలంలో వర్షాలు పడక పంటలు పెట్టినటువంటి రైతులు పంటలు ఎండిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందని, ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి పంటలకు వేసుకోవడానికి అనుకూలంగా తగిన వర్షాలు కురవకపోవడంతో వేసిన పంటలు ఎండిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా టమోటా, కంది, దోస, వేరుశనగ, వరి తదితర పంటలను సాగు చేసిన వారు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.పంటల సాగు కోసం అప్పులు చేసి పెట్టుబడులు పెట్టామని, ప్రస్తుతం వర్షాలులేక పంటలు చేతికి వచ్చే పరిస్థితి లేకపోవడంతో అప్పులు ఎలా తీర్చాలో అర్థంకాని పరిస్థితి నెలకొందని వాపోయారు. కరువు పరిస్థితులు ఇలాగే కొనసాగితే తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల ను ఆదుకోవాలని కోరారు. నియోజకవర్గంలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టి లో ఉంచుకుని రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు తీసుకున్న బ్యాంకు రుణాల్లో రూ.2 లక్షల వరకు మాఫీ చేయాలని కోరారు. కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం గుర్తించి వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పంటలు నష్టపోయి రైతులు నిరాశకు గురవుతున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్ పి ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల హరికుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన దళితులందరికీ ఎస్సీ కార్పొరేషన్ లోన్లను వెంటనే మంజూరు చేయాలి. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ అధికారుల ద్వారా తక్షణమే పరిష్కరించాలి. దళితులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి.ప్రతి పంచాయతీలో దళితులకు స్మశాన వాటిక స్థలాలను కేటాయించాలి. గత ప్రభుత్వ హయాంలో నిలిపివేసిన దళితుల 28 రకాల సంక్షేమ పథకాలను తిరిగి పునరుద్ధరించేందుకు ప్రభుత్వంతో చర్చలు జరపాలి అని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారంనిధులు కేటాయించి, వారి అభ్యున్నతికే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హక్కుల సాధనకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# చాగలమర్రిలో కుక్కల బెడద.. ప్రజల్లో భయాందోళన......







**ఎన్ని సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలించని వైనం......**

**స్పందించని అధికారులపై ఆగ్రహం**

**చాగలమర్రి , సెప్టెంబర్ 25( ప్రజాజ్యోతి న్యూస్ ) ;**నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతం నుంచి ఇప్పటి వరకు చాలా మందిని కుక్కలు కరిచినట్లు స్థానికులు చెబుతున్నారు. చాగలమర్రి గ్రామంలో 100కు పైగా వీధి కుక్కలు సంచరిస్తున్నాయని , బస్టాండ్ లలో , పుర వీధుల పరిసరాల్లోనూ పలువురిపై కుక్కలు దాడి చేసినట్లు స్థానికులు చెబుతున్నారు.కుక్కల్లో వ్యాధుల వ్యాప్తిపై కూడా ప్రజల్లో ఆందోళన నెలకొంది. వ్యాధి సోకిన , కుక్క కరిస్తే మనుషులకు రేబీస్ వంటి ప్రాణాంతక వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉండటంతో, అధికారులు వెంటనే స్పందించి పరిస్థితిని పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు."అయ్యా.. కుక్కలు కరుస్తున్నాయి.. మమ్మల్ని రక్షించండి" అంటూ బాధితులు, స్థానికులు అధికారులను వేడుకుంటున్నా సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలు బయటకు రావాలంటే భయపడుతున్నారని చెబుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణ, ప్రజల భద్రత, అవసరమైన వైద్య చర్యలపై తక్షణ చర్యలు చేపట్టాలని చాగలమర్రి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# ముంపుకు గురైన గ్రామాలను పరిశీలించిన ఎమ్మెల్యే కూన రవికుమార్







**- రెండు రోజులుగా అల్లిన పనుకుపర్త గ్రామాల్లో ప్రజా పర్యటన**

**- వరద నీటిలో నడుచుకుంటూ ఇంటింటికీ వెళ్ళి ప్రజల పరిస్థితిని తెలుసుకున్న రవికుమార్**

**- ఇంటింటికీ ఆహారం , త్రాగునీరు పంపిణీ**

**- అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ**

**బూర్జ , ప్రజాజ్యోతి న్యూస్ :**గత రెండు రోజులుగా కురుస్తున్న 'అర్నాబ్' తుఫాను కారణంగా నాగావళి నది తీవ్ర స్థాయిలో పొంగిపొర్లుతుండటంతో ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ మండలం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా అల్లిన, పనుకుపర్త, నాగావళి పరివాహక ప్రాంతాలన్నీ నది వరద నీటితో ముంపునకు గురయ్యాయి.ఈ విషయం తెలిసిన వెంటనే స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర పి.యూ.సి చైర్మన్ కూన రవికుమార్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా క్షేత్రస్థాయిలో ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించారు. వరద నీటిని సైతం లెక్కచేయకుండా వరద నీటిలో నడుచుకుంటూ గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్క ఇంటికీ స్వయంగా వెళ్లారు.ముంపు బారిన పడిన ప్రతి కుటుంబాన్ని కలిసి, వారి స్థితిగతులను అడిగి తెలుసుకుని భరోసా కల్పించారు.

**ఇంటింటికీ ఆహారం తాగునీరు:**

ఏ ఒక్కరూ ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతో ప్రతి కుటుంబానికి తక్షణమే ఆహారం, సురక్షిత మంచి నీటిని స్థానిక నాయకులు తో పంపిణీ చేయించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలి గ్రామంలోనే ఉంటూ అధికారులకు నేరుగా ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే వరద నీటిని తొలగించే చర్యలు చేపట్టి, విద్యుత్ పునరుద్ధరణ, వ్యాధులు వ్యాపించకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు వెంటనే ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. నాయకులు ప్రజాసేవకే పరిమితం కావాలి కూటమి నాయకులు , కార్యకర్తలు ప్రతి క్షణం ప్రజలకు అందుబాటులో ఉండాలని, బాధితుల ఇబ్బందులు తీర్చే వరకు విశ్రమించకూడదని పిలుపునిచ్చారు.ఈ విస్తృత పర్యటనలో మాజీ శాసనమండలి సభ్యులు పీరుకట్ల విశ్వప్రసాద్ , రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ అనేపు రామకృష్ణ , బూర్జ మండల అధ్యక్షులు రాంజీ, కోడి గోపి , రాంబాబు ,తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పిస్తాం

## డ్వామా పిడి నాగమహేశ్వరరావు



**తాళ్లపూడి ,సెప్టెంబర్ 25, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల గురించి వివరించారు. జాబ్ కార్డులు ఉన్న వారందరికీ పని కల్పించేలా చర్యలు తీసుకుంటామని డ్వామా పీడీ ఎ. నాగమహేశ్వరరావు తెలిపారు. ప్రజల నుండి ఫిర్యాదులు రాగా వాటిని గుర్తించి పొరపాట్లను సరిదిద్దుకునే అవకాశం కల్పిస్తామని, స్పందించని తప్పులకు కారణమైన సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. 2025-26 సంవత్సరంలో రూ.10.60 కోట్లకు పైగా పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో విజయరాజు, డీ. నరేష్, డిప్యూటీ ఎంపీడీవో బి. అమ్మిరాజు, ఎస్ఆర్పీ బి. సూర్యచక్రం, ఏపీవో సీహెచ్. రమాదేవి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల సమస్యలపై బద్వేలు ఎమ్మెల్యేకు ఏబీవీపీ వినతిపత్రం



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)బద్వేలు శాఖ ఆధ్వర్యంలో బద్వేలు ఎమ్మెల్యే దాసరి సుధా ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ కడప విభాగ్ కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ...రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న సుమారు ?6,800 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.బకాయిలు సకాలంలో విడుదల కాకపోవడంతో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అదేవిధంగా పీజీ విద్యార్థులకు సంబంధించిన జీఓ నెం.77పై ప్రభుత్వం పునఃపరిశీలించి జీఓ నెం.77 ను రద్దు చేయాలని అభిలాష్ కోరారు. ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల విషయంలో విద్యార్థులపై ఒత్తిడి లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, విద్యార్థుల సమస్యలను ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే చొరవ తీసుకుని ప్రభుత్వం దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ తరఫున విజ్ఞప్తి చేసినట్లు అభిలాష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ బద్వేలు కన్వీనర్ చంద్ర,ప్రశాంత్, సాయి, చందు పాల్గొన్నారు.

## శుక్రవారం సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి విశేష పూజలు..



**చాగలమర్రి, సెప్టెంబర్ 25( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రిలో శుక్రవారం సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి రాధాకృష్ణ విశేష పూజలు జరిపించారు. మహిళలందరూ అమ్మవారి యందు లలిత సహస్రనామాలు పఠించారు.ఉభయదారులుగా బైసాని మురళి ధర్మపత్ని అనురాధ అరవింద్ సుప్రజ బైసాని నందకిషోర్ షణ్ముఖ పూజ బాలాజీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ, ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు, కమిటీ సభ్యులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుడు నులకాని సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**కొయ్యలగూడెం :25 సెప్టెంబర్కొయ్యలగూడెం : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** కొయ్యలగూడెం మండలం పొంగుటూరు గ్రామానికి చెందిన జనసైనికుడు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారి వీరాభిమాని నులకాని సుధాకర్ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శుక్రవారం పొంగుటూరు లోని సుధాకర్ నివాసానికి చేరుకుని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం రూ.50, 000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సుధాకర్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు భరోసా కల్పించారు. సుధాకర్ కుటుంబానికి అండగా నిలుస్తామని, కష్టకాలంలో వారికి తోడుగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో, ఎమ్మార్వో మిగిలిన అధికారులు మరియు కూటమి నాయకులు పారెపల్లి రమేష్, కొప్పుల రాజేష్, మారిశెట్టి అనిల్, శివకుమార్, చిరంజీవి, కొప్పుల శ్రీకాంత్, వామిశెట్టి మధు, పూనెం రాజా, మారిశెట్టి సాయి మణికంఠ,తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాల్లో జనసేన నాయకుల పర్యటన





## బాధితులకు అండగా కదారి తమ్మయ్య నాయుడు గొల్లప్రోలు

**(ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు వరద ప్రభావిత ప్రాంతాల్లో జనసేన నాయకులు శుక్రవారం పర్యటించారు. పట్టణ జనసేన నాయకులు కదారి తమ్మయ్య నాయుడు ఆధ్వర్యంలో సూరం పేట, ఎస్సీ పేట, ఈబీసీ కాలనీ, నూతనంగా ఏర్పాటు చేసిన హౌసింగ్ బోర్డు కాలనీల్లో పర్యటించి, వరదల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వరదల ప్రభావంతో ఎదురవుతున్న ఇబ్బందులు, స్థానికంగా నెలకొన్న సమస్యలపై ప్రజల నుంచి వివరాలు సేకరించారు. ఈ పర్యటనలో ఎస్ సి పేట భాదితులు త్రాగడానికి మంచి నీరు అందించాలని కోరగా వెంటనే నాయుడు స్పందించి మున్సిపల్ ఏ ఈ కి చెప్పగా వెంటనే కుళాయి ఇవ్వడంతో పాటు వాటర్ ట్యాంక్ పంపించే ఏర్పాటు చేసారు. అలాగే గొల్లప్రోలు పట్టణ శివారు ప్రాంతం హౌసింగ్ బోర్డ్ కాలనీ బ్రిడ్జివద్ద వరద ప్రవాహంలో ఒక వ్యక్తి చిక్కుకున్నాడు. అదే సమయంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న జనసేన నాయకులు కదారి తమ్మయ్య నాయుడు వెంటనే స్పందించి అక్కడ బ్రిడ్జి పనులు నిర్వహిస్తున్న జెసిబి డ్రైవర్ని ఆ వ్యక్తిని రక్షించవలసిందిగా కోరారు. వెంటనే జెసిబి సహాయంతో ఆ వ్యక్తిని డ్రైవర్ చాకచక్యంగా కాపాడాడు. కదారి నాయుడు డ్రైవర్ని అభినందించారు. ఈ పర్యటనలో జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, వార్డు ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# ఘనంగా అంగన్వాడీ ఉత్సవ వేడుకలు







**దువ్వూరు, సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ (సెప్టెంబర్ పోషణ మాసం) మరియు సేవా కార్యక్రమాలలో భాగంగా 25 సంవత్సరాల సేవా సంకల్ప్ అభియాన్ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ్ ఉత్సవాలు మరియు అంగన్వాడీ ఉత్సవాలు ఘనంగా మండల వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో సూపర్ వైజర్స్ సౌజన్య, వరలక్ష్మి, కళావతి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్‌లు మాట్లాడు తూ పోషకాహార అవగాహన గురించి గర్భిణులు, బాలింతలు మరియు చిన్న పిల్లలకు పౌష్టికాహారం ప్రాముఖ్య తపై అవగాహన కల్పించడం. అలాగే ఆరోగ్య పరీక్షలు మహిళలు, పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం గురించి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల సేవలను గుర్తించి వారిని ప్రోత్సహించడం. స్థానిక ప్రదర్శనలు పౌష్టికాహార పదార్థాల తయారీ, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రంలో మూడు రోజులపాటు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా ప్రతి అంగన్వాడి కేంద్రంలో తొమ్మిదవ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం తో కలిపి నిర్వహించడం జరుగుతుంది . ఈ ఉత్సవం ద్వారా అంగన్వాడీ కేంద్రంలో అందరికీ పోషణ, మాతృ సంరక్షణ, టీకాలు, ,సామాజిక సేవలకు సంబంధించి న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు మరియు వివిధ సేవల గురించి లబ్ధిదారులకు వివరించి వారి నుండి వారి నిజమైన అనుభవ రూపంలో వారి అభిప్రాయం స్వీకరించడం సమాజం ముందుకు తీసుకురావడం జరుగుతుంది పిల్లల కోసం చిన్నచిన్న వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరికృష్ణ కేంద్ర రాష్ట్ర జిల్లా స్థాయిలో అంగన్వాడి సేవలు విస్తరణ, పోషణ ట్రాకర్ లో నమోదు, ప్రధానమంత్రి మాతృ వందన యోజన, మిషన్ ఇంద్రధనస్సు, పోషణబీ పడాయి బి, బేటి బచావో బేటి పడావో, ప్రసూతి సమయంలో అందించిన నగదు బదిలీ మొదలైన అనేక సేవా పథకాల గురించి వివరించడం జరి గింది అనంతరం గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించడం అంగన్వాడి కార్యకర్తలకు ఆశా కార్యకర్తలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వికసిత, బిజెపి కార్యవర్గ సభ్యులు ఆరవేటి హరికృష్ణ,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ఎస్ బ్రహ్మాచారి, బిజెపి మండల అధ్యక్షుడు అమ్మిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,మండల కార్యదర్శి రామకృష్ణ చారి మరియు అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## తెల్లం కృష్ణ కు నివాళు లర్పించిన న్యూ డెమోక్రసి నాయకులు



**బుట్టాయగూడెం సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):-** మండలంలోని తూర్పు రేగులకుంట గ్రామానికి చెందిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి పార్టీ సీనియర్ కార్యకర్త తెల్లం కృష్ణ(70)) గురువారం రాత్రి అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి టి సుధాకర్,ఆ పార్టీ నాయకులు శుక్రవారం తూర్పు రేగులకుంట వెళ్ళి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి పార్టీ సీనియర్ కార్యకర్త తెల్లం కృష్ణ మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ తెల్లం కృష్ణ అరుణోదయ కళాకారుడని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పార్టీ తరుపున ప్రధాన నగరాలలో డబ్బు నృత్యం చేస్తూ ప్రదర్శనలలో పాల్గొనేవాడని గుర్తుచేసుకున్నారు. జిల్లాలో పార్టీ నిర్వహించే కార్యక్రమాలలో కళారూపాలు నిర్వహించి చాలా చురుకుగా పనిచేశాడని వారు అన్నారు. 70 సంవత్సరాల వయస్సు వచ్చినప్పటికీ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవాడని అలాంటి తెల్లం కృష్ణ మరణం పార్టీకి,అరుణోదయ సంస్థకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కారం రాఘవ,ఎస్ రామ్మోహన్,తగరం బాబురావు,మంద్రు ముక్కారెడ్డి, కైగాల సూరిబాబు,ఆసి లక్ష్ముడు తదితరులు పాల్గొని నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# జనసేనలో చేరిన యనమల కృష్ణుడు

## పార్టీ కండువాతో సాదరంగా ఆహ్వానించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్..




**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** వైసీపీ సీనియర్ నేత, తుని నియోజకవర్గ నాయకుడు యనమల కృష్ణుడు శుక్రవారం జనసేన పార్టీలో చేరారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆయనకు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించి, పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తుని నియోజకవర్గంలో పార్టీకి పెద్ద దిక్కుగా ఉంటూ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. క్యాడర్‌కు అండగా ఉంటూనే, కూటమి భాగస్వామ్య పక్షాలతో సఖ్యతగా ముందుకెళ్లాలని స్పష్టం చేశారు. 4 దశాబ్దాలు కృష్ణుడి సీనియారిటీకి తగిన గుర్తింపు, గౌరవం ఇస్తామని పవన్ హామీ ఇచ్చారు. కాగా, త్వరలోనే యనమల కృష్ణుడిని తుని నియోజకవర్గ జనసేన ఇంచార్జిగా నియమించే అవకాశాలు ఉన్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# వైసీపీ కార్యాలయంలో: బుగ్గన అర్జున్ రెడ్డి



**బేతంచెర్ల:సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి)** పట్టణం లోని వైసీపీ కార్యాలయంలో యువనేత బుగ్గన అర్జున్‌రెడ్డి శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో నెలకొన్న సమస్యలను నాయకులు, కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు తీరు, పట్టణం లో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వారితో చర్చించారు. పార్టీ నాయకులు, కార్యకర్త లు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకు రావాలని బుగ్గన అర్జున్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వరరెడ్డి, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు ఇబ్రహీం, మధుకుమార్, వైసీపీ నాయకులు బుగ్గన మనుమోహన్‌రెడ్డి, బుగ్గన కుమార్‌రెడ్డి, సలీం, వలీభాష, పిట్టల మధు, రంగస్వామి, వెంకటేష్, బుగ్గానపల్లె వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు గంబూజియా చేపలు: వైద్య బృందం



**బేతంచర్ల, సెప్టెంబరు 25(ప్రజా జ్యోతి)** దోమల నివారణలో భాగంగా మండలంలోని పలు నీటి వనరుల్లో గంబూజియా చేపలను శుక్రవారం విడుదల చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నంద్యాల వారి ఆదేశాల మేరకు, జిల్లా మలేరియా అధికారి సూచనలతో మలేరియా శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. బుగ్గనపల్లిలోని బావి, ముద్దవరంలోని పెద్ద నీటి కుంట, హెచ్.కొట్టాలలో సచివాలయం సమీపంలోని పెద్ద నీటి కుంట, బేతంచర్ల బైటిపేటలోని బావిలో నీటిలో ఉన్న దోమల లార్వాలను నివారించేందుకు గంబూజియా చేపలను వదిలారు. కార్యక్రమంలో బేతంచర్ల మలేరియా యూనిట్ అధికారి బి.సుబ్బరాజు, మండల డిప్యూటీ ఎంపీడీఓ మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి శివ నాగయ్య, శివన్న, ఆరోగ్య సహాయకులు రామాంజనేయులు, ప్రభాకర్, విజయ్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పీ జయసుధ, ఏఎన్‌ఎంలు సావిత్రి, రేష్మ బేగం, ఆశా కార్యకర్తలు సులోచన, పుష్ప, సుజాత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పాఠశాల నులిపురుగుల నివారణ గురించి



**ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 25** ప్యాపిలి వైద్యాధికారి డాక్టర్. వి. రంగా రెడ్డి, డాక్టర్. రాహుల్ గారు కస్తూరిభా గాంధీ రెసిడెన్సిల్ పాఠశాల ను సందర్శించి జాతీయ నులిపురుగుల నివారణ గురించి మాట్లాడుతూ కడుపు లో ఉండే నులిపురుగుల వలన రక్తహీనత ఏర్పడుతుందని సంవత్సరానికి రెండు సార్లు ఆల్బండాజోల్ మాత్ర నమిలి చెప్పరిచ్చి మింగలని,హ్యాండ్ వాషింగ్, వ్యక్తిగత పరిశుభ్రత, తినే ఆహార పదార్థాలను ఆకుకురలు కూరగాయలు శుభ్రంగా కడుక్కోవడం ఉడికించడం గురించి, బహిరంగ ప్రదేశాలకు వెళ్లినప్పుడు చెప్పులు ధరించడం,మరుగుదొడ్లు ఇంటి లో నిర్మించుకోవడం, వాడడం, పరిసరాల పరిశుభ్రత పైన విద్యార్థినిలకు అవగాహనా కల్పించడం జరిగింది. అనంతరం ఆల్బండాజోలు 400 మిల్లి గ్రాముల మాత్రలు విద్యార్థినిలకు ఇచ్చి నమిలి చప్పారించి మింగించడం జరిగింది. 12 సచివాలయం లలో ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో,జూనియర్ కళాశాల,అంగన్వాడీ సెంటర్ ల లో 9000 పిల్లలకు గాను 8542 మంది పిల్లలకు వేసి 97% శాతం సాధించడం జరిగింది, బడికి ఈరోజు రాని వారికి 05.10.2026 మప్ అప్ లో వేయడం జరుగుతుంది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రియాంక, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి రాఘవేంద్ర గౌడు,మనోహర్ రెడ్డి, అధ్యపకులు,ఏ ఎన్ ఎం రమాదేవి,ఆశ కార్యకర్త రమాదేవి పాల్గొన్నారు

## నాగభూషణం కళాశాలలో ఎన్‌సీసీ ఆర్మీ ఎన్‌రోల్‌మెంట్ సెలెక్షన్స్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, సేవా భావాన్ని పెంపొందించడంలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సి సి) కీలక పాత్ర పోషిస్తుందని కళాశాల పరిపాలన అధికారి రాచపూడి వెంకట సాయి కృష్ణ తెలిపారు. బద్వేల్‌లోని శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ పీజీ (అటానమస్) కళాశాలలో గత కొన్ని దశాబ్దాలుగా విద్యార్థులకు ఎన్‌సీసీ శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా నేడు కళాశాల ప్రాంగణంలో ఆర్మీ ఎన్‌రోల్‌మెంట్ సెలెక్షన్స్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో కళాశాల నుంచి 36 మంది విద్యార్థులు ఆర్మీ ఎన్‌రోల్‌మెంట్‌కు ఎంపికైనట్లు కళాశాల పరిపాలన అధికారి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో దేశ సేవ పట్ల ఆసక్తి, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగే లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో లలిత్ బాబు, ఎస్ ఎం సునీల్ కుమార్, నవాబ్ సుబేదార్ సుధీర్ శివ చరణ్ కుమార్, హవాల్దార్ గణేష్, హవాల్దార్ శశి కుమార్, సివిల్ స్టాఫ్ రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. కళాశాల ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ బాల ఓబులేసు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## తడి పొడి చెత్త ఇస్తే 'దసరా ధమాకా' ఆఫర్స్



**దువ్వూరు,సెప్టెంబర్25 ( ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సెప్టెంబరు 24 నుంచి అక్టోబర్ 24 వరకు ఇంటింటి పరిశుభ్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ప్రతి గ్రామంలో తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించి హరిత రాయబారులకు, వేరువేరుగా పొడి చెత్తను ఇవ్వడంపై అవగాహన కార్యక్రమాలు మండల వ్యాప్తంగా నిర్వహించారు. ఇంటింటి పరిశుభ్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఎంపీడీవో జవహర్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లెల్ల గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించారు. దసరా ధమాకా భాగంగా స్వచ్ఛ రథానికి పొడి చెత్తనిచ్చే కుటుంబాలకు 10 కేజీల పైన పొడి చెత్త నిచ్చే కుటుంబానికి ఒక టోకెన్ ఇవ్వబడుతుందని. వీటిని దసరా పండుగ సందర్భంగా లక్కి డిప్ తీసి ముగ్గరిని ఎంపిక చేయడం జరుగుతుంది. వారికి ప్రోత్సాహంగా ఇంటి వాడకానికి ఉపయోగపడే వస్తువులను బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రజలందరూ కూడా తడి చెత్త పొడి చెత్తను ఇంటి దగ్గరే వేరు చేసి పొడి చెత్త నుంచి బీన్ బ్యాగ్ విధానంలో రిసేలబుల్ వస్తువులన్నింటిని ఒక ప్రత్యేకమైన బ్యాగులో ఉంచుకొని స్వచ్ఛ రథం వచ్చినప్పుడు ఆపరేటర్ కు అమ్మాల్సి ఉంటుందని తెలిపారు. ఈ విధంగా చెత్తను రోడ్లపై పడేయడం కాకుండా దానిని హరిత రాయదమబారులకు ఇవ్వడము అలాగే స్వచ్ఛరథానికి ఇచ్చి ఆదాయం పొందడం రెండు జరగడం వల్ల గ్రామం పరిశుభ్రంగా ఉండి కుటుంబానికి ఆదాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపీడీఓ హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ సాగర్ మరియు హరిత రాయబారులు,ప్రజలు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,